ప్రజాశక్తి

ఆదివారం 7 జులై 2024 8 పేజీలు

ప్రకాశం బాపట్ల







మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటమురళి

అందుబాటులోకి ఉచిత ఇసుక

- జిల్లాలో అందుబాటులో 72,736 మెట్రిక్ టన్నులు..
- కలెక్టర్ వెంకటమురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ఉచిత ఇసుక నూతన విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలులోకి తెచ్చిందని జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి ప్రకటించారు. ఇసుక నూతన విధానంపై జిల్లాస్థాయి కమిటీ సమావేశం శనివారం స్థానిక కలెక్టర్ ఛాంబర్‌లో శనివారం జరిగింది. ఇసుక వనరులు ప్రజలందరికీ అందుబాటులోకి వచ్చాయని కలెక్టర్ చెప్పారు. ఇసుక పాత విధానం లోపభూయిష్టంగా ఉందన్నారు. ప్రభుత్వం గుర్తించి ఇసుక కోసం ప్రజలు ఇబ్బందులు పడకుండా నూతన విధానానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఉచిత ఇసుక విధానంలో ప్రజలందరికీ ఇసుకను అందుబాటులోకి తెచ్చిందన్నారు. జిసికెఎస్ ఏజెన్సీల నుంచి ఇసుక స్టాక్ పాయింట్లను స్వాధీనం చేసుకోవాలని ఆర్‌డివోలు, తహాశీల్దార్లను ఆదేశించారు. మండల స్థాయిలో ప్రత్యేక టీములు నియమిస్తామన్నారు. ప్రజలు స్వేచ్ఛగా ఇసుక తీసుకువెళ్లడానికి ప్రభుత్వం ఆమోదించిందన్నారు. ఈ నెల 8 నుంచి ఉదయం 6 గంటల నుంచి ఇసుక వినియోగదారులకు ఉచితంగా ఇవ్వనుందన్నారు. రేవుల వద్ద వాహనంలోకి ఇసుక లోడింగ్ ఖర్చు, ప్రయాణ ఖర్చులు మాత్రమే ఉంటాయని స్పష్టం చేశారు. ప్రజల కోసం మైన్స్ అండ్ జియాలజీ వెబ్ సైట్ లో పూర్తి వివరాలు ఉంచామన్నారు. వినియోగదారులు తమ ఆధార్, ఇతర ధ్రువీకరణ పత్రాలను చూపి ఇసుక తీసుకోవచ్చన్నారు. జిల్లాలోని ఆరు ఇసుక స్టాక్ పాయింట్ల వద్ద 72,736 మెట్రిక్ టన్నులు ఇసుక విక్రయానికి సిద్ధంగా ఉందని చెప్పారు. వినియోగదారుడి ▶ 2లో

పోస్టింగుల కోసం ప్రదక్షిణలు



- మంత్రులు, ఎమ్మెల్యేల సిఫార్సుల కోసం తీవ్ర యత్నాలు
- రెవెన్యూ, పోలీసు శాఖలపై నేతల ఆచీతూచీ నిర్ణయాలు
- జిల్లా అధికారుల నియామకాలపైనా రాజకీయ ముద్ర

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

ప్రభుత్వం మారాక అధికారుల బదిలీలపై కసరత్తులు కొనసాగుతూనే ఉన్నాయి. ఇప్పటి వరకూ కలెక్టర్ బదిలీ ఒక్కటే కీలకంగా జరిగింది. మిగతావన్నీ జరగాల్సి ఉంది. రాష్ట్రస్థాయిలో తీసుకునే బదిలీల విషయం అలా ఉంచితే జిల్లాస్థాయిలో మంత్రులు, ఎమ్మెల్యేల ఇష్టానుసారంగా జరిగే వాటిపై ఇప్పుడు తర్జనభర్జనలు నడుస్తున్నాయి. రెవెన్యూ, పోలీసు శాఖల బదిలీలు కీలకంగా మారాయి. వీటిపైనే మంత్రులు, ఎమ్మెల్యేలు ఆచీతూచీ అడుగులు వేస్తున్నారు. ఇప్పటివరకూ గత ప్రభుత్వంలో రాజకీయంగా ముద్రపడిన వారంతా విఆర్‌లోనూ, తెరచాటు ఉండే పోస్టుల్లో ఉన్నారు. వారంతా ఇప్పుడు తెరపైకి వచ్చారు. తమకు అవకాశం కల్పించాలని అన్ని కోణాల్లో సిఫార్సులు చేయిస్తున్నారు. పోస్టింగుల కోసం నేతల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. వారి ట్రాక్ రికార్డు ఆధారంగా మనవాడైతే పర్వాలేదనుకుని సిఫార్సు లేఖలు ఇస్తున్నారు. జిల్లా అధికారులపైనా వెనుకా ముందు ఆలోచించి నిర్ణయాలు తీసుకుంటున్నారు. కీలకమైన ఎస్‌ఈలు, జిల్లా అధికారులు, కమిషనర్లు, ఆర్డీఓలపై కసరత్తు చేస్తున్నారు. పార్టీకి ముద్ర పడిన వారికి ప్రాధాన్యత ఇస్తున్నారు. వైసిపికి అంటకాగిన వారిని పక్కనపెట్టేస్తున్నారు. ఇంకా చెప్పాలంటే తప్పుకోవడం మినహా ఎటువంటి మినహాయింపులు లేవని చెబుతున్నారు. ఇప్పటికే జాబితాలను సిద్ధం చేసుకుంటున్నారు. నియోజకవర్గాల్లో చూస్తే ఎమ్మెల్యేలకు కీలమైన పోస్టులుగా తహాశీల్దార్లు, సిఐలు, ఎస్‌ఐలున్నారు. వీరిని ఏరికోరి తెచ్చుకుంటున్నారు. గతంలో సహకరించిన వారికి అవకాశం ఇస్తున్నారు. ఎమ్మెల్యేలు వీరిపై అన్ని కోణాల్లో పరిశీలించి తమకు అనుకూలంగా ఉండే వారిని పెట్టుకునేందుకు దృష్టి సారించారు. ఆశావహులుగా పలువురు అధికారులు పోస్టింగు కోసం ఎమ్మెల్యేలకు వారి బయోడేటాలు ఇచ్చి పోతున్నారు. కీలకమైన స్థానాల్లో సమర్ధవంతమైన అధికారులను పెట్టుకునేందుకు పావులు కదుపుతున్నారు. అన్ని విషయాల్లోనూ మంత్రి డోలా వీరాంజనేయస్వామి, జిల్లా కేంద్ర ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ కీలకపాత్ర పోషిస్తున్నారు. వీరిద్దరి మద్దతుతో నియోజకవర్గాల్లోనూ ప్రయత్నాలు చేస్తున్నారు. జిల్లా కేంద్రంలో ఓ శాఖ ఎస్‌ఈ నియామకంలో ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ సిఫార్సులతో ఫైలు కదిలింది. ఒంగోలు డీఎస్పీపైనా దామచర్ల ఇప్పటికే ఓ నిర్ణయానికి వచ్చారు. ఆర్డీవోపైనా మంచి అధికారి కోసం ఆరా తీస్తున్నారు. నియోజకవర్గాల్లోనూ అధికారులను మార్చుకునే అవకాశం ఎమ్మెల్యేలకే ఇచ్చారు. మరోవైపు మంత్రి గొట్టిపాటి రవికుమార్‌పైనా పోస్టింగుల కోసం ఒత్తిళ్లు పెరిగాయి. ట్రాన్స్‌కోలో బదిలీలపై ఆయనకు ఎమ్మెల్యేలు లేఖలు ఇచ్చి ▶ 2లో



కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్సీ లక్ష్మణరావు

కలెక్టర్‌కు ఎమ్మెల్సీ లక్ష్మణరావు శుభాకాంక్షలు

బాపట్ల జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన వెంకటమురళిని కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో కృష్ణా, గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కెఎస్.లక్ష్మణరావు, యుటిఎఫ్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ బాపట్ల జిల్లాలో విద్యారంగానికి తోడ్పాటును అందించాలన్నారు. గుంటూరు ఛానల్ విస్తరణకు సహకరించాలని కోరారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో యుటిఎఫ్ బాపట్ల జిల్లా నాయకులు ఉన్నారు.

- ప్రజాశక్తి, బాపట్ల

అప్పుల బాధ తాళలేక

కౌలు రైతు ఆత్మహత్య

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన సిపిఎం నేతలు





పేరయ్య కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న రమాదేవి, ఇన్‌సెట్లో పేరయ్య (ఫైల్)

ప్రజాశక్తి-బాపట్ల

అప్పుల బాధ తట్టుకోలేక కౌలు రైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన బాపట్ల మండలం, భర్తిపూడి గ్రామంలో శనివారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. బాపట్ల మండలం, భర్తిపూడి గ్రామానికి చెందిన రావి పేరయ్య(67) అనే కౌలు రైతు రైతుల వద్ద నుండి పొలం కౌలుకు తీసుకొని వ్యవసాయం చేశాడు. ప్రకతి వైపరీత్యాలు, ఇతర సమస్యల కారణంగా వ్యవసాయంలో నష్టం రావడంతో తెచ్చిన అప్పులు తీర్చలేక అప్పుల పాలయ్యాడు. మొత్తం రూ.10 లక్షల వరకు అప్పులు తేలారు. అప్పులిచ్చిన వారి నుంచి ఒత్తిడి తీవ్రం కావడంతో శుక్రవారం రాత్రి పురుగుల మందు తాగాడు. గమనించిన ▶ 3లో

అన్ని మౌలిక సదుపాయాలతో

అద్దంకిని అభివృద్ధి చేస్తాం..

- తక్షణమే రోడ్ల మరమ్మతులు పూర్తిచేయాలి
- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి



మాట్లాడుతున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్

ప్రజాశక్తి-అద్దంకి

పెరుగుతున్న జనాభాకు, విస్తరిస్తున్న అద్దంకి పట్టణానికి అనుగుణంగా అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించి.. అద్దంకిని అభివద్ధి పథం వైపు మళ్లించడంలో సంపూర్ణ సహకారం అందిస్తానని, అందుకు అనుగుణంగా అధికారులు తగిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శాఖల వారీగా జరుగుతున్న అభివృద్ధి పనులను, పనుల జాప్యంలో వస్తున్న ఇబ్బందులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా గత 15 సంవత్సరాల నుండి అద్దంకి పట్టణ జనాభా క్రమేపి పెరుగుతోందని, పట్టణం కూడా విస్తరిస్తుందని దానికి అనుగుణంగా మౌలిక సౌకర్యాలు కల్పించడంలో గత ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేసిందని పేర్కొన్నారు. పట్టణంలో తన దష్టికి వచ్చిన తాగునీటి సమస్య గురించి అడిగి తెలుసుకున్నారు. కొత్త పైపులైన్ల పేరుతో పట్టణంలో అరవై రెండు కిలోమీటర్ల మేర సిమెంటు రోడ్డును ధ్వంసం చేశారని, తిరిగి రోడ్డును పూర్తి మరమ్మత్తులు చేయకపోవటమేమిటని అధికారులను ప్రశ్నించారు. తక్షణమే ఆ రోడ్లు మరమ్మతుల పూర్తికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గత ప్రభుత్వం వరదల్లో కొట్టుకుపోయిన గుండ్లకమ్మ ప్రాజెక్టు గేటును బిగించలేకపోయిందని, తద్వారా వచ్చిన నీరంతా ▶ 4లో

నేడు చైనా పర్యటన..అభివృద్ధి విశేషాలపై సదస్సు

పాల్గొననున్న మార్క్సిస్టు పత్రిక ఎడిటర్ ఎస్.వెంకట్రావు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో 'చైనా పర్యటన - అభివృద్ధి విశేషాలపై' సదస్సు సుందరయ్య భవన్‌లోని సూరారెడ్డి సీతారావమ్మ మీటింగ్ హాలులో ఆదివారం సాయంత్రం ఐదు గంటలకు జరుగుతుందని కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి మారెళ్ళ సుబ్బారావు, టి.భక్తసింగ్‌రాజు, బత్తుల ముసలారెడ్డి ఓ సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ నాయకులు, వారి మిత్రులు 11 మంది బృందం ఇటీవల చైనాలో పర్యటించి వచ్చిందని, పర్యటన విశేషాలు వివరించటానికి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. చైనా పర్యటన - అభివృద్ధి విశేషాలపై జరిగే సదస్సులో వక్తగా మార్క్సిస్టు పత్రిక సంపాదకులు ఎస్.వెంకట్రావు పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో నగరంలోని మేధావులు, ప్రజలు, ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.

అందుబాటులోకి ఉచిత ఇసుక

(మొదటిపేజీ తరువాయి)

నుంచి డిజిటల్ పేమెంట్‌కు మాత్రమే అనుమతి ఉంటుందని కలెక్టర్ వెంకటమురళి స్పష్టం చేశారు. ఒక వ్యక్తికి ఒక రోజులో కేవలం 20 టన్నులు మాత్రమే తీసుకెళ్లడానికి అనుమతిస్తామన్నారు. వినియోగదారులకు ఎలాంటి సమస్యలు రాకుండా, భవన నిర్మాణదారులకు భారం లేకుండా ఉచిత ఇసుక విధానాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. ఇసుక నూతన విధానం అమలులోకి వచ్చినందున అక్రమాలు జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. నల్ల బజారులో ఇసుక అక్రమ విక్రయాలు అరికట్టాలన్నారు. ఎవరైనా అక్రమాలకు పాల్పడితే అధికారులు చర్యలు తీసుకోవాలని, లేకుంటే అధికారులే బాధ్యులన్నారు.

ఉచిత ఇసుక విధానంపై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఇక నుంచి ఇసుక నిరంతరం అందుబాటులో ఉంటుందనే విషయాన్ని ప్రజలకు తెలపాలన్నారు. స్టాక్ పాయింట్ల వద్ద ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. సచివాలయం సిబ్బందిలో ఒకరిని స్టాక్ పాయింట్ల వద్ద నియమించాలన్నారు. 24 గంటల పాటు పోలీసులు ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

ఇసుక స్టాక్ పాయింట్ల వద్ద వాహనాలలోకి లోడింగ్ చేసినందుకు కేవలం రూ.20 ధరను ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ప్రస్తుతం బాపట్ల మండలం మార్కెట్ యార్డ్ లోని ఇసుక స్టాక్ పాయింట్‌లో 15,450 మెట్రిక్ టన్నులు ఇసుక అందుబాటులో ఉందని తెలిపారు. వేటపాలెం జాతీయ రహదారి వద్ద స్టాక్ పాయింట్‌లో 4,053 మెట్రిక్ టన్నుల ఇసుక, అద్దంకి మండలం అనమనమూరు స్టాక్‌పాయింట్‌లో 10,374 మెట్రిక్ టన్నులు, అద్దంకి తిమ్మాయపాలెం స్టాక్‌పాయింట్‌లో 5,103 మెట్రిక్ టన్నులు, మార్టూరు స్టాక్ పాయింట్‌లో 2,897 మెట్రిక్ టన్నులు, కొల్లూరు మండలం జువ్వలపాలెంలో స్టాక్‌పాయింట్‌లో 34,859 మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో ఉందన్నారు. ఇసుక స్టాక్ పాయింట్ల వద్ద దస్త్రాలు పక్కాగా ఉండాలని సూచించారు. వాహనదారులు నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానాలు విధించాలన్నారు.

సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ విఠలేశ్వరరావు, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్.సత్తిబాబు, గనుల శాఖ ఏడీ రాజేష్, ఆర్డీవోలు, డి.ఎస్.పిలు, తహశీల్దార్లు పాల్గొన్నారు.

రేపల్లె: మండలంలోని జువ్వలపాలెం గ్రామం లోని ఇసుక రీచ్ నందు ఈనెల 8నుండి ప్రతి రోజు ఉదయం 6గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు ఇసుక పంపిణీ జరుగుతుందని ఆర్డిఓ హేలా షారోన్ తెలిపారు.

పోస్టింగుల కోసం ప్రదక్షిణలు

(మొదటిపేజీ తరువాయి)

సిఫార్సులు చేస్తున్నారు. వాటి ఆధారంగా ఎస్ఈ మొదలు, ఎడీలు, డిఇలు, ఏఈల పోస్టింగులపై బదిలీ పర్వం సాగుతోంది. జిల్లా కేంద్రంలో దాదాపుగా అన్ని శాఖల అధికారుల మార్పులు తప్పవంటు న్నారు. జడ్పీ సీఈఓ, జిల్లాపంచాయతీ అధికారి, మైనింగు, గృహనిర్మాణం, మున్సిపల్ కమిషనర్లు, డుమా పీడీ, డిఆర్‌డిఏ పీడీ, ఆర్‌డబ్ల్యుఎస్ తదితర ఉన్నతాధికారులను తమకు అనుకూలమైన వారిని తెచ్చుకునే వేట మొదలు పెట్టారు. మండలాల్లో తహశీల్దార్లు, ఎస్ఐలు బదిలీలు ప్రక్రియ జరగాల్సి ఉంది. ఎమ్మెల్యేల నుంచి అంతా క్లియర్ అయ్యాక బదిలీల ప్రక్రియ జరగనుంది. కలెక్టర్ కొత్తగా వచ్చినందున ఎమ్మెల్యేలు సూచించిన వారితో జాబితా తయారు చేసి ఉత్తర్వులు ఇవ్వనున్నారు. ఎస్పీ బదిలీ అవుతారా? లేదా? అన్నదీ తేలాల్సి ఉంది. ఆయన కొనసాగితే మాత్రం పోలీసు శాఖలో బదిలీల ప్రక్రియ చేపడతారు. ఏదేమైనా వైసిపి హయాంలో ఉన్న కీలకశాఖల్లో అధికారులందరినీ సాగనంపేందుకు కసరత్తు మాత్రం వేగంగానే సాగుతోంది.

సబ్ స్టి ట్యూటెడ్ సర్వీసు నోటీసు

మా క్లయింటు అలహరి వెంకటేశ్వరరావు, S/o కొండలరావు, సోపిరాలగ్రామం, చిన్నగంజాం మండలం, బాపట్ల జిల్లా అనువారి వలన సంజాయిషి పొంది ఇందు వెంట తెలియునది ఏమనగా

మా క్లయింట్ అలహరి వెంకటేశ్వరరావు, అనువారు నరహరి హరికృష S/o బాల కోటయ్య సోపిరాల గ్రామం, చిన్నగంజాం మండలం,బాపట్ల జిల్లా అనువారి పై చీరాల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో ఓ.యస్.నెం. 244/22 దావాను దాఖలు చేశి యున్నారు.దావా సమన్లను మీరు తీసుకొనక కాలయాపన చేయు చున్నందున శ్రీ కోర్టు వారు సబ్ స్టి ట్యూటెడ్ సర్వీసు ద్వారా సమన్లు జారీ చేసినందున మీరు నరహరిహరికృష్ణ S/o బాల కోటయ్య, సోపిరాల గ్రామం అను వారు ది.08-07-2024న చీరాల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో ఉదయం గం.10-30 నిముషాలకు స్వయముగా గాని, న్యాయవాది గారి ద్వారా గాని హాజరై ఆక్షేపణలు తెలియజేయవలసినదిగా కోరడమైనది. లేని యెడల పై కేసు మీ పై పరోక్షముగా తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఇట్లు
ఎం.వి.చలపతిరావు,
పి.సీతా ప్రసన్న,
అడ్వకేట్స్ ,చీరాల.

సవరణ నోటీసు

ది. 12-06-2024న ప్రజాశక్తి బాపట్ల జిల్లా దినపత్రికలో ప్రచురించిన దావా నెం. 22/2011 లో 4వ ప్రతివాదియైన పేరు మారం లలిత తండ్రి (లేటు) మారం వెంకయ్య అను పేరు పొరపాటున ప్రచురితమైనది. సదరు మారం లలితకు బదులుగా మారం లతగా భావించవలసినది.సదరు దావా ది. 08-07-2024న శ్రీయుత చీరాల సీనియర్ జడ్జి వారి కోర్టు నందు ఉదయం గం. 10-30 ని.లకు స్వయంగా సదరు మారం లత ఖద్దునగాని, వకీలు ద్వారాగాని పై కోర్టులో హాజరై కోర్టు వారితో మనవి చేసుకోవలసిది. లేనియెడల సదరు విషయమై నీ పరోక్షమున విచారించి తీర్మానము చేయుదురని తెలియజేయడమైనది.

స్థలం : చీరాల
తేది : **06-07-2024**

గుంటుపల్లి శ్రీనివాసులు
న్యాయవాది, చీరాల.

సవరణ నోటీసు

ది. 12-06-2024న ప్రజాశక్తి బాపట్ల జిల్లా దినపత్రికలో ప్రచురించిన దావా నెం. 155/2010 లో 4వ ప్రతివాదియైన పేరు మారం లలిత తండ్రి (లేటు) మారం వెంకయ్య అను పేరు పొరపాటున ప్రచురితమైనది. సదరు మారం లలితకు బదులుగా మారం లతగా భావించవలసినది.సదరు దావా ది. 08-07-2024న శ్రీయుత చీరాల సీనియర్ జడ్జి వారి కోర్టు నందు ఉదయం గం. 10-30 ని.లకు స్వయంగా సదరు మారం లత ఖద్దునగాని, వకీలు ద్వారాగాని పై కోర్టులో హాజరై కోర్టు వారితో మనవి చేసుకోవలసిది. లేనియెడల సదరు విషయమై నీ పరోక్షమున విచారించి తీర్మానము చేయుదురని తెలియజేయడమైనది.

స్థలం : చీరాల
ది: **03-07-2024**

గుంటుపల్లి శ్రీనివాసులు
న్యాయవాది, చీరాల.

IN THE COURT OF I ADDITIONAL JUNIOR CIVIL JUDGE: TIRUPATI
O.S. NO. 1721 OF 2006

BETWEEN
D. Bagavathi **...Plaintiff**
AND
P.Kondaiah(died)& others.
...Defendants

SUIT SUMMONS TO THE DEFENDANT No.11

D.11) V.Jyothi D/o late Kondaiah, D.No.3-47, Srinagar Colony, Ongole town, Prakasam District.

Madam,

Please take Summons that the above Suit has been posted on 12-07-2024 for your appearance. Please attend on that day before the above said Court by 10-30 A.M. either in person or through your Advocate and file your objections if any. Otherwise, the matter will be decided exparte.

HEARING DATE : 12-07-2024.

P.BALARAM, B.Com.,B.L.,
M.RAMACHANDRA REDDY,
ADVOCATES – TIRUPATI
Cell No.9948156064

సబ్ స్టి ట్యూటెడ్ సర్వీస్ నోటీసు

మా క్లయింటు బొమ్మిశెట్టి గోపి S/o వెంకటేశ్వర్లు డోర్.నెంబర్ 9-169, నియర్ సాయిబాబా టెంపుల్ దేశాయిపేట, వేటపాలెం మండలం అను వారి వలన సంజాయషి పొంది యిందు వెంట తెలియజేయునది ఏమనగా

మా క్లయింట్ రాచేటి మురళీకృష్ణ S/o రూనమ్మ, అనువారిపై ప్రాంసరీ నోటు బాకీ రాబట్టు కొనుటకు చీరాల ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో ఓ.యస్.నెం.262/2022 దావాను దాఖలు చేసియున్నారు. దావా సమన్లును మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు సబ్ స్టిట్యూటెడ్ సర్వీసు ద్వారా సమన్లు జారీ చేసినందున మీరు అనగా రాచేటి మురళీకృష్ణ అనువారు ది:08-07-2024న చీరాల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో ఉదయం గం.10-30 నిముషాలు స్వయముగా గాని, న్యాయవాది గారి ద్వారా గాని హాజరై ఆక్షేపణలు తెలియజేయవలసినదిగా కోరడమైనది.లేని యెడల పై కేసు మీపై పరోక్షముగా తీర్మానింపబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఇట్లు
ఎం.వి.చలపతిరావు,
పి.సీతా ప్రసన్న,
అడ్వకేట్స్ ,చీరాల.

మహారాజశ్రీ అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P. : 50/2019
IN
O.S.No : 162/2014

యామని సురేష్‌రెడ్డి .....డి.హెచ్.ఆర్
V/s
వాగుమడుగు వెంకట శివ కామేశ్వరరావు
& ఇతరులు ..... జె.డి.ఆర్

ప్రకటన

టు:
R4) వాగుమడుగు హెమంత
D/o లేట్ వెంకట శివ కామేశ్వరరావు
R5) వాగుమడుగు ఉదయిని
D/o లేట్ వెంకట శివ కామేశ్వరరావు ఇద్దరి నివాసం :4th లైన్, N.T.R. నగర్, అద్దంకి టౌన్ , మరియు మండలం, ప్రకాశం జిల్లా (Old), బాపట్ల జిల్లా (New)

పై నంబరు E.P.లో మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినప్పటికి మీరు దురుద్దేశ్య పూర్వకముగా తీసుకొనక తిరిగి పంపుచున్నందువలన మీకు పైE.Pలో నోటీసును ఈ ప్రకటన ద్వారా కోర్టువారు జారీ చేసి మీ హాజరు నిమిత్తం ఈ E.P.ను తేది. 05-08-2024 నకు వాయిదా వేశారు. కావున మీరు ఆ తేదిన ఉదయం గం.10-30 ని.లకు పై కోర్టువారి ఏదుట స్వయముగాగాని, వకీలు ద్వారా గాని హాజరయి పై E.Pలో మీ ఆక్షేపణలను తెలియజేయవలెను. లేని ఏడల పైE.P.ను మీ పరోక్ష మందు తీర్మానించదరని తెలియ జేయడమయినది.

// శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో //

వి. సుబ్రహ్మణ్యం, బి.ఎ.,బి.యల్.,
డి.హెచ్.ఆర్. తరుపు న్యాయవాది

సవరణ నోటీసు

ది. 12-06-2024న ప్రజాశక్తి బాపట్ల జిల్లా దినపత్రికలో ప్రచురించిన దావా నెం. 39/2011 లో 4వ ప్రతివాదియైన పేరు మారం లలిత తండ్రి (లేటు) మారం వెంకయ్య అను పేరు పొరపాటున ప్రచురితమైనది. సదరు మారం లలితకు బదులుగా మారం లతగా భావించవలసినది. సదరు దావా ది. 08-07-2024న శ్రీయుత చీరాల సీనియర్ జడ్జి వారి కోర్టు నందు ఉదయం గం. 10-30 ని.లకు స్వయంగా సదరు మారం లత ఖద్దునగాని, వకీలు ద్వారాగాని పై కోర్టులో హాజరై కోర్టు వారితో మనవి చేసుకోవలసిది. లేనియెడల సదరు విషయమై నీ పరోక్షమున విచారించి తీర్మానము చేయుదురని తెలియజేయడమైనది.

స్థలం : చీరాల
ది: **03-07-2024**

గుంటుపల్లి శ్రీనివాసులు
న్యాయవాది, చీరాల.

మహారాజశ్రీ అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A NO. 371/2020
O.S NO. 74/2011

గుడిపాటి రమాదేవి ..... పిటీషనర్
V/s
గుడిపాటి వెంకటరత్నం (డైడ్) వగైరా..రెస్పాండెంట్స్

To
R9) గంగవరపు లక్ష్మి భర్త ఏడుకొండలు పులిపాడు గ్రామం, ముండ్లమూరు మండలం, ప్రకాశం జిల్లా.

దావాలో చనిపోయిన మొదటి ప్రతివాదికి వారసులుగా పిటీషనర్‌ను రికగ్నైజ్ చేయమని పిటిషనర్ పై పిటిషన్ దాఖలు చేసి నీకు ఎన్ని మార్లు నోటీసు పంపించినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పేపరు ప్రకటన ద్వారా నీకు నోటీసు జారీ నిమిత్తం వాయిదా తేది 02.8.2024 కి వేసినారు. ఆ రోజు ఉదయం 10:30 నిమిషములకు మీరు స్వయముగా గాని, ప్లీడర్ ద్వారా గాని పై కోర్టులో హాజరుపడి మీకు ఆక్షేపణలు ఉంటే తెలియ పరచగలరు. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించగలరని తెలియ పరచడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

అద్దంకి
తేది : 06-07-2024

కరి రామకృష్ణారావు, B.A.,L.L.B.,
అడ్వకేటు అద్దంకి
Cell: 9849235720

మహారాజశ్రీ మార్కాపురం ఆరవ అదనపు జిల్లాజడ్జి గారి కోర్టులో
ఐ.ఎ. నెం: 571/2018
ఇన్
ఓ.ఎస్. నెం: 33/2015

షేక్ ఖాశింపీరా ..... పిటీషనర్/వాది
వర్సెస్
షేక్ ఖాదర్‌సాహెబ్ చనిపోయినందున వారసులు (డి2 మరియు డి4 నుండి డి7)
షేక్ ఖాజా మహ్మద్ షరీఫ్ వగైరాలు ... రెస్పాండెంట్లు

టు,
ఆర్5) షేక్ మహబూబ్ బాష, ప్రయివేట్ ఉద్యోగి తండ్రి: ఖాదర్ సాహెబ్, పోలీస్ స్టేషన్ రోడ్డు కొమరోలు గ్రామం, పోస్టు, మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలోని 1వ ప్రతివాది అయిన షేక్ ఖాదర్ సాహెబ్ చనిపోయినందున ఆయన వారసులైన ఆర్4 నుండి ఆర్ 7 వారిని దావాలో ప్రతివాదులుగా చేర్చు నిమిత్తం ఈ నెంబరు దావాలోని వాది మరియు ఇందులో పిటీషనరు ఎల్ఆర్ పిటీషన్ దాఖలు చేసి యున్నాడు. సదరు ఎల్ఆర్ పిటీషన్‌లోని 5వ రెస్పాండెంట్ కోర్టులో హాజరగు నిమిత్తం పై కోర్టు ద్వారా సదరు దావాను 10-07-2024వ తేదీకి వాయిదా వేసియున్నారు. కనుక సదరు 5వ రెస్పాండెంట్ పై తేదీన అనగా 10-07-2024వ తేదీ ఉదయం 10:30 గంటలకు పై కోర్టులో తాను స్వయముగా గానీ లేదా వకీలు ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేని యెడల కోర్టు పై దావాలోని ఎల్ఆర్ పిటీషన్‌ను మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని ఇందు మూలముగా తెలుపడమైనది.

వాయిదా: 10-07-2024 ఇట్లు
మార్కాపురం **ఇమ్మడిశెట్టి నాగేశ్వరరావు**
పిటీషనర్ దావా పరం
అడ్వకేట్, మార్కాపురం.

మహారాజశ్రీ అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A NO: 370/2020
O.S NO: 74/2011

గుడిపాటి రమాదేవి ..... పిటీషనర్
V/s
గుడిపాటి వెంకటరత్నం (డైడ్) వగైరా...రెస్పాండెంట్స్

To
R9) గంగవరపు లక్ష్మి, భర్త ఏడుకొండలు, పులిపాడు గ్రామం, ముండ్లమూరు మండలం, ప్రకాశం జిల్లా.

దావాలో చనిపోయిన రెండవ ప్రతివాదికి వారసులను చేర్చమని పిటిషనర్ పై పిటిషన్ దాఖలు చేసి నీకు ఎన్నిమార్లు నోటీసు పంపించినను తీసుకొనక కాలయాపన చేయు చున్నందున ఈ పేపరు ప్రకటన ద్వారా నీకు నోటీసు జారీ నిమిత్తం వాయిదా తేది 02-08-2024 కి వేసినారు. ఆ రోజు ఉదయం 10:30 నిమిషములకు మీరు స్వయముగా గాని, ప్లీడర్ ద్వారా గాని పై కోర్టులో హాజరుపడి మీకు ఆక్షేపణలు ఉంటే తెలియపరచగలరు. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించగలరని తెలియ పరచడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

అద్దంకి
తేది : 06-07-2024

కరి రామకృష్ణారావు, B.A.,L.L.B.,
అడ్వకేటు అద్దంకి
Cell: 9849235720

మహారాజశ్రీ దర్శి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐ.పి.నెంబర్:6/2021

కొమ్ము సాని శ్రీనివాసరెడ్డి .. పిటీషనర్/వాది
వర్సెస్
తానిగుండాల తిరుపతిరెడ్డి వగైరాలు
... రెస్పాండెంట్లు/ప్రతివాదులు

టు,
ఆర్-1) తానిగుండాల తిరుపతిరెడ్డి
తండ్రి చిన్న రామయ్య,
ఆర్/ఓ కొష్టాలపల్లి గ్రామం,
పొదిలి మండలం, ప్రకాశం జిల్లా.
ఆర్-2) తానిగుండాల లక్ష్మి రెడ్డి
తండ్రి రోశి రెడ్డి, ఆర్/ఓ కొష్టాలపల్లి గ్రామం,
పొదిలి మండలం, ప్రకాశం జిల్లా.
ఆర్-4) దొండ్లేటి రామమూర్తి @ రామా మూర్తి
తండ్రి చిన్న అంకి రెడ్డి, ఆర్/ఓ కొష్టాలపల్లి గ్రామం,
పొదిలి మండలం, ప్రకాశం జిల్లా.
ఆర్-7) తానిగుండాల శివా రెడ్డి
తండ్రి లక్ష్మీనారాయణ, ఆర్/ఓ కొష్టాలపల్లి గ్రామం,
పొదిలి మండలం, ప్రకాశం జిల్లా.
ఆర్-8) తానిగుండాల రామి రెడ్డి
తండ్రి రోశిరెడ్డి, ఆర్/ఓ కొష్టాలపల్లి గ్రామం,
పొదిలి మండలం, ప్రకాశం జిల్లా.
ఆర్-9) దొండ్లేటి శ్రీనివాస రెడ్డి,
తండ్రి అక్కిరెడ్డి, ఆర్/ఓ కొష్టాలపల్లి గ్రామం,
పొదిలి మండలం, ప్రకాశం జిల్లా.
ఆర్-14) దొండ్లేటి పెద్ద వెంకట రెడ్డి,
తండ్రి వెంకట సుబ్బయ్య, ఆర్/ఓ కొష్టాలపల్లి
గ్రామం, పొదిలి మండలం ప్రకాశం జిల్లా.
ఆర్-23) యర్రముడి భాస్కర్, తండ్రి
నరసింహారావు, ఆర్/ఓ మల్లవరం గ్రామం,
పొదిలి మండలం, ప్రకాశం జిల్లా.
ఆర్-24) యర్రముడి వెంకటేశ్వర్లు,
తండ్రి సుబ్బయ్య, ఆర్/ఓ మల్లవరం గ్రామం,
పొదిలి మండలం, ప్రకాశం జిల్లా.
ఆర్-25) కాలువ రామ మోహన్ రావు
తండ్రి రంగసుబ్బయ్య, ఆర్/ఓ పొదిలి గ్రామం,
పొదిలి మండలం, ప్రకాశం జిల్లా.

నోటీసు

పై నెంబర్ దావా /పిటిషన్ తేదీ : 19-07-2024 దిన మీ నోటీసు కొరకు ఉన్నది. కావున పై నంబరు దావా / పిటీషన్ ఎందు మీకు ఎటువంటి ఆక్షేపణలు ఉన్న యెడల తేదీ :19-07-2024 దిన ఉదయం 10:30 గంటలకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని లేక లాయర్ గారి ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్ష మున తీర్మానించబడునని మీకు తెలియజేయడ మైనది.

// శ్రీ కోర్ట్ వారి ఉత్తర్వుల మేరకు //

తేదీ: 06-07-2024.
వాయిదా తేది : **19-07-2024** ఇట్లు

వరికూటి నాగరాజు, బికాం, బి.యల్.,
పిటిషనర్ తరుపున అడ్వకేట్స్,
దర్శి- పొదిలి, ప్రకాశం జిల్లా.
సెల్: **89855 63337, 94401 40498.**



క్యారం బోర్డులు బహూకరిస్తున్న దాతలు

క్యారం బోర్డుల బహూకరణ

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

మండలంలోని ఉప్పుగుండూరు శాఖ గ్రంథాలయానికి స్టార్ స్టూడియో వ్యవస్థాపకులు కెవి రామిరెడ్డి జ్ఞాపకార్థం ఆయన సతీమణి కోటేశ్వరమ్మ, కుమారులు యుగంధర్, విఠల్‌లు విద్యార్థులకు పుస్తక పఠనంతో పాటు ఆటల పట్ల ఆసక్తి కల్పించే ఉద్దేశంతో రెండు వేల రూపాయల విలువ గలిగిన 2 క్యారమ్ బోర్డులు అందజేశారు. వాటిని వారి తరపున సామాజిక సేవా కార్యకర్త తెలగతోటి శామ్యూల్, శనివారం గ్రంథపాలకుడు ప్రసాదుకు అందజేశారు. విద్యార్థులకు ఆటల పట్ల అభిరుచి కలిగించే ప్రయత్నంలో భాగంగా క్యారమ్ బోర్డులు గ్రంథాలయానికి దాతలు సహకరించడం అభినందనీయమని ప్రసాదు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌టిఆర్ హెల్త్ యూనివర్సిటీ విశ్రాంత రిజిస్ట్రార్ పాలపర్తి జయకర్ బాబు వాసవి క్లబ్ జిల్లా క్యాబినెట్ కోశాధికారి పులకణం రాజేష్, పక్కెల సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై యువకుడి హత్య

వివాహేతర సంబంధాల నేపథ్యంలో ఘటన ● విచారణ మొదలుపెట్టిన పోలీసులు

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ జాతీయ రహదారిపై వివాహేతర సంబంధాల నేపథ్యంలో ఒక యువకుడిని హత్య చేసిన సంఘటన శనివారం ఉదయం జరిగింది. జాతీయ రహదారి వెంబడి వివాహేతర సంబంధాలు పెట్టుకుని జీవనం సాగిస్తున్న లక్ష్మి అనే యువతితో బాపట్ల జిల్లా చెరుకుపల్లి మండలం ఇంటూరు గ్రామానికి చెందిన గోపి(35) అనే యువకుడు ఏడు సంవత్సరాల నుంచి వివాహేతర సంబంధాలు పెట్టుకుని జీవనం సాగిస్తున్నాడు. వీరంతా జాతీయ రహదారి మీదే తిరుగుతూ ఉండేవారు. లక్ష్మి గత కొన్ని రోజుల నుంచి గుంటూరు జిల్లా దుగ్గిరాల ప్రాంతానికి చెందిన నాగరాజు అనే యువకుడితో దగ్గరగా ఉంటూ వివాహేతర సంబంధాలు సాగిస్తోందని చెబుతున్నారు. అయితే ఈ విషయం తెలుసుకున్న గోపి గత వారం రోజులుగా నాగరాజు, లక్ష్మితో గొడవపడుతూ వచ్చాడు. శుక్రవారం రాత్రి కూడా జాతీయ రహదారి మీద వీరు ముగ్గురూ ఒకరినొకరు కొట్టుకుంటూ తిట్టుకుంటూ ఉన్నారు. అది అయిపోయిన తర్వాత తెల్లవారుజామున గోపిని జాతీయ రహదారి మీద ఉన్న హోటల్ పక్కన బండరాయితో తలపై బాది గోపిని హత్య చేశారు. అది జరిగిన అనంతరం వెంటనే నాగరాజు, లక్ష్మి అక్కడ నుంచి పరారైపోయారు. శనివారం ఉదయం విషయం తెలుసుకున్న చుట్టుపక్కల ప్రాంతాల హోటళ్ల యజమానులు పోలీసులకు సమాచారం అందజేశారు. ఘటన స్థలాన్ని సీఐ దాచేపల్లి రంగనాథ్, ఎస్ఐ టి శ్రీరామ్ ఘటన స్థలాన్ని పరిశీలించారు.



గోపి మృతదేహాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

చుట్టుపక్కల వారిని విచారించారు. వీరంతా జాతీయ రహదారి మీద వివాహేతర సంబంధాలు పెట్టుకుని జీవనం సాగిస్తుంటారని, ఈ నేపథ్యంలో ఒకరినొకరికి దగ్గరయి పూర్తిగా క్లోజ్‌గా ఉంటున్నారని, ఈ ప్రవర్తన హత్యల వరకు దారితీసిందని పోలీసులు విచారణలో తెలుసుకున్నారు. తెల్లవారుజామున హత్య చేసి నాగరాజు, లక్ష్మి అక్కడ నుంచి పరారైపోవటంతో పోలీసులు వారిని పట్టుకునేందుకు వారి స్వగ్రామాలైన తెనాలి ప్రాంతానికి వెళ్లారు. ఘటన స్థలాన్ని ఒంగోలు డిఎస్‌పి కిషోర్‌బాబు పరిశీలించి గోపి మృతదేహం మీద ఉన్న గాయాలను పరిశీలించారు. అతి త్వరలోనే ఈ కేసును ఛేదిస్తామని వివరించారు.

అపార్ట్‌మెంట్ పై నుంచి జారిపడి యువకుడు మృతి

ప్రజాశక్తి-పొదిలి

అపార్ట్‌మెంట్‌పై నీళ్ల ట్యాంక్ శుభ్రం చేస్తుండగా ప్రమాదవశాత్తు జారి కింద పడి ఓ యువకుడు మృతి చెందాడు. ఈ సంఘటన శనివారం జరిగింది. పొదిలి పట్టణంలోని దర్శి రోడ్డులో ఉన్న ఎస్ఎస్ఆర్ అపార్ట్‌మెంట్‌లో నీళ్ల ట్యాంక్ శుభ్రపరచడానికి నలుగురు వ్యక్తులు రాగా కోమటికుంట్ల వెంకట సుబ్బయ్య(35) అనే వ్యక్తి ప్రమాదవశాత్తు కాలుజారి కిందపడటంతో అక్కడికక్కడే మృతి చెందాడు. దీంతో అతడి భార్య, బంధువులు కన్నీరు మున్నీరయ్యారు. మృతుడు పొదిలి మండలం బుచ్చెనపాలెం గ్రామానికి చెందిన వ్యక్తి. పూర్తి సమాచారం తెలియవలసి ఉంది.

టీడీపీ ఫ్లెక్సీలు చించివేతపై విచారణ

ప్రజాశక్తి-పుల్లలచెరువు

పుల్లలచెరువు మండలంలోని గంగవరం గ్రామంలో జరిగిన టీడీపీ ఫ్లెక్సీల చించివేతపై విచారణ చేస్తున్నామని పుల్లలచెరువు ఎస్ఐ ఎండి ఫిరోజ్ ఫాతిమా తెలిపారు. శనివారం ఆమె మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ సందర్భంగా గంగవరం సచివాలయంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను కొంత మంది వైసీపీ నాయకులు చించి, కాళ్లతో తొక్కివేశారని టీడీపీ నాయకులు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఫ్లెక్సీల చించివేతపై విచారణ జరుపుతున్నట్లు ఆమె తెలిపారు.

హెల్మెట్ ధరించండి.. ప్రాణరక్షణ పొందండి

ప్రజాశక్తి-శింగరాయకొండ

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రజాశ్రేయస్సుకు ద్విచక్ర వాహనదారులు వారి ప్రాణ రక్షణకు విధిగా హెల్మెట్ ధరించుట గురించి శనివారం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో కందుకూరు కోర్టు మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శింగరాయకొండ రైల్వే రోడ్డు కూడలిలో ద్విచక్ర వాహన చోదకులకు హెల్మెట్ ధరించుట వలన కలుగు ప్రయోజనం గురించి అవగాహన కల్పించారు. కుటుంబ యజమాని చిన్నపాటి నిర్లక్ష్యం వలన ప్రమాదం జరిగినప్పుడు తనపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబం రోడ్డున పడుతుందని సీనియర్ న్యాయవాది బక్కమంతుల వెంకటేశ్వర్లు అన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని కోరారు. కార్యక్రమంలో న్యాయ సేవా సహాయకులు పంతగాని వెంకటేశ్వర్లు, కోర్టు కానిస్టేబుల్ శ్రీహరి, స్టేషన్ కానిస్టేబుల్ బొడ్డు విజయ్, కోర్టు సిబ్బంది కోటేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

నో పాలిటిక్స్... ఓన్లీ అడ్మినిస్ట్రేషన్: ఎమ్మెల్యే ఉగ్ర

ప్రజాశక్తి-కనిగిరి: కనిగిరి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం మండల పరిషత్ కార్యాలయం సమావేశం మందిరంలో ఎంపీపీ దంతలూరి ప్రకాశం అధ్యక్షతన జరుగగా ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. శాఖల వారీగా ప్రగతి పనులపై సమీక్షను నిర్వహించారు. ఎంపీపీ దంతలూరి ప్రకాశం, జడ్పిటిసి మడతల కస్తూరిరెడ్డి, ఎంపీటీసీ హజరత్తమ్మలు ఎమ్మెల్యే నరసింహారెడ్డిని శాలువాతో సత్కరించి పూల మొక్కను అందజేశారు. కనిగిరి మండలానికి సంబంధించిన సర్పంచులు, ఎంపీటీసీలు అందరూ మీకు సహకరించి మండల అభివృద్ధిలో భాగస్వాములు అయ్యేందుకు సిద్ధంగా ఉన్నారని జెడ్పిటిసి మడతల కస్తూరిరెడ్డి ఎమ్మెల్యే ఉగ్రకు తెలియజేశారు. మీరు అనుమతిస్తే రన్నింగ్‌లో ఉన్న పనులు పూర్తి చేస్తారని తెలిపారు. నో పాలిటిక్స్, ఓన్లీ అడ్మినిస్ట్రేషన్



వెలుగు శాఖ అధికారులపై ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్న ఎమ్మెల్యే ఉగ్ర

జరుగుతుందని, అభివృద్ధిని ఆటంకపరిచే పని తాను చేయనని, ప్రజాసేవకే ప్రథమ ప్రాధాన్యతని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పక్కా గృహాలను టిడిపి ప్రభుత్వం మంజూరు చేస్తుందని ఆయన తెలిపారు. పలువురు ఎంపీటీసీలు, సర్పంచులు గ్రామాల లో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపీడీవో మహేష్, వివిధ శాఖల అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

కౌలు రైతు ఆత్మహత్య

(మొదటిపేజీ తరువాయి)

కుటుంబ సభ్యులు పొన్నూరు ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శనివారం తెల్లవారుజామున రైతు మరణించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బాపట్ల ఏరియా వైద్యశాలకు తరలించారు. రైతు పేరయ్యకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

సిపిఎం నేతల పరామర్శ

అప్పుల బాధ తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్న బాపట్ల మండలం, భర్తిపూడి గ్రామ కౌలు రైతు రావి పేరయ్య కుటుంబసభ్యులను శనివారం సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.రమాదేవి పరామర్శించారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ కౌలు రైతులు అనేక ఆర్థికపరమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గత ప్రభుత్వం పండించిన ధాన్యాన్ని అమ్ముకునేందుకు సైతం అనేక ఆంక్షలు విధించి రైతులను నానా ఇబ్బందులకు గురిచేసిందన్నారు. ఇప్పటికైనా స్పందించి కౌలు రైతులను ఆదుకోవాలన్నారు. మృతి చెందిన కౌలు రైతు పేరయ్య భార్య పద్మను రమాదేవి ఓదార్చారు. కౌలు రైతు కుటుంబాన్ని పరామర్శించిన వారిలో సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్.గంగయ్య, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కష్ణమోహన్, భర్తిపూడి గ్రామ పంచాయతీ సర్పంచి ఆచంట అమరేష్ ఉన్నారు.

'పృథులగిరి' అభివృద్ధికి చర్యలు తీసుకుంటాం

మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి

ప్రజాశక్తి-పొదిలి

శ్రీ పృథుల గిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని మంత్రికి స్థానిక వినతి ప్రజాశక్తి మర్రిపూడి. మర్రిపూడి కొండపై వేంచేసిన శ్రీ పృథులగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం అభివద్ధికి చర్యలు తీసుకోవాలి కోరుతూ స్థానిక టిడిపి నాయకులు రాష్ట్ర మంత్రివర్యులు డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామికి వినతిపత్రం సమర్పించారు. శనివారం స్థానిక పృథులగిరి కొండకు దైవదర్శనానికి వచ్చిన ఆయనకు స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. కొండపైన అర్చకులు పూర్ణ కుంభం తో ఆహ్వానించారు. స్థానిక టిడిపి నాయకులు కొండ వద్దకి చేరుకునేందుకు గతంలో తారు రోడ్డు మంజూరైనప్పటికీ ఒక కిలోమీటరు అటవీ శాఖ అధికారులు అనుమతి లేక పనులు నిలిచిపోయాయన్నారు. ఈ సందర్భంగా మంత్రి డోల మాట్లాడుతూ సాధ్యమైనంత త్వరగా అటవీ శాఖ అనుమతులు మంజూరు చేయిస్తానని, సిమెంట్ రోడ్లు ఇతర వాళ్లకు నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రేగుల వీరనారాయణ, చేరెడ్డి నరసారెడ్డి, యర్రమోతు శ్రీనివాసులు, తుళ్లూరి వెంకట నరసింహం, బాల, సామి రాజా, వివిధ గ్రామ నాయకులు బోయపాటి కృష్ణారెడ్డి, సూరసాని కృష్ణారెడ్డి, మండల, గ్రామ కార్యకర్తలు పాల్గొన్నారు.



మంత్రికి పూర్ణకుంభంతో స్వాగతం

జీతం ఇప్పించండి సారూ!

ప్రజాశక్తి-మద్దిపాడు

తనపై కక్ష పెట్టుకుని 8 నెలలుగా జీతం ఇవ్వకుండా సర్పంచ్ సుబ్బారావు తనను ఇబ్బందులు పెడుతున్నాడని, తన భార్య గర్భవతి అని, హాస్పటల్ ఖర్చులకన్నా జీతం ఇవ్వమని వేడుకొన్నప్పటికీ కనికరించడం లేదని షెడ్డుమిత్ర కార్మికుడు మోరబోయిన సురేష్ తన ఆవేదనను వ్యక్తం చేశాడు. అదేంటని అడిగితే అసభ్య పదజాలంతో దూషిస్తూ నీ దిక్కున్నచోట చెప్పుకో అంటున్నాడని శనివారం మండల కేంద్రమైన మద్దిపాడులోని ఈవోపిఆర్ డి రఘుబాబుకు షెడ్డుమిత్ర కార్మికుడు సురేష్ వినతిపత్రం అందజేసి తన ఆవేదనను చెప్పాడు. మండల పరిధిలోని దొడ్డవరం పంచాయతీలోని ఎస్‌డబ్ల్యూపిసిలో ఎం సురేష్ షెడ్ మిత్రగా 2020 నుంచి పని చేస్తున్నాడు. పని చేసే సమయంలో స్టార్ యాక్టివిటీ ఎండ్ ఆక్టివిటీ కూడా నిర్వహించినట్లు సురేష్ తెలిపారు. తన భార్య గర్భవతిగా ఉందని, ప్రసవ సమయం ఆసన్నమైందని, హాస్పటల్ ఖర్చుల కింద డబ్బు అవసరమని అనేకసార్లు కార్యదర్శిని, సర్పంచ్‌ను వేడుకొన్నానని చెప్పారు. సర్పంచ్ తనకు జీతం ఇవ్వకపోగా అసభ్య పదజాలంతో దూషించారని ఆరోపించారు. గతంలో పంచాయతీలో నీటి పన్నుల వసూలు విషయంలో అవకతవకలు జరిగాయని పరిశీలన అధికారిగా వచ్చిన ఈవోపీఆర్డి రఘుబాబుకు సర్పంచ్ తన సొంత కాంట్రాక్ట్ పనుల్లో కూడా తమను ఉపయోగించుకొని పంచాయతీ నిధుల నుంచి ఇచ్చే జీతాలతో సరి పెట్టుకోమని చెప్పిన విధానాన్ని పరిశీలన అధికారి ఎదుట పంచాయతీ పారిశుధ్య కార్మికులు, షెడ్ మిత్ర కార్మికుడైన చెప్పడంతో తనపై సర్పంచ్ కక్ష కట్టి ఎనిమిది నెలల నుంచి జీతాలు ఇవ్వకుండా ఆపినట్లు షెడ్ మిత్ర సురేష్ ఆరోపించారు. ఇప్పటికైనా తనకు ఇవ్వాల్సిన జీతాన్ని ఇప్పించే విధంగా చూడాలని ఈవోపీఆర్డి రఘుబాబును కోరారు. దీనిపై స్పందించిన ఆయన పంచాయతీ కార్యదర్శి లతీఫ్ బాషాను వివరణ కోరగా 15వ ఆర్థిక సంఘం నిధుల కింద షెడ్ మిత్ర ఎం సురేష్‌కు జీతాలు మంజూరు చేయగా సర్పంచ్ తన ఓటీపీని చెప్పకుండా ఇబ్బందికి గురి చేస్తున్నారని ఈవోపీఆర్డికి కార్యదర్శి లెటర్ పూర్వకంగా ఫిర్యాదు చేశారు.

పాదయాత్రకు ఎమ్మెల్యే సంఘీభావం

ప్రజాశక్తి-కంభం రూరల్

గిద్దలూరు నియోజకవర్గ శాసనసభ్యులుగా ముత్తుముల అశోక్‌రెడ్డి ఎన్నికైన సందర్భంగా కంభం మండలం, తురిమెళ్ల గ్రామానికి చెందిన టీడీపీ నాయకురాలు, మాజీ సర్పంచ్ నారిశెట్టి వీరమ్మ ఆధ్వర్యంలో శనివారం నల్లమల అటవీ ప్రాంతంలోని నెమలిగుండ్ల రంగనాయక స్వామి వారి ఆలయం వరకు స్థానిక టీడీపీ, జనసేన యువకులు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా వారికి సంఘీభావం తెలియచేస్తూ గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి పాదయాత్ర చేపట్టిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియచేశారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మాధ సుభద్ర, స్థానిక మరియు మండల ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

వైఎస్‌ఆర్ జయంతిని జయప్రదం చేయండి

ప్రజాశక్తి-పొదిలి

ఈ నెల 8వ తేదీ మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతి ఉత్సవాలను రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించనునట్లు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి షేక్ సైదా తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన దివంగత రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతి ఉత్సవాలను ఏపీసీసీ చీఫ్ షర్మిలారెడ్డి సారథ్యంలో ఈ నెల 8వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు మంగళగిరిలోని సీకే కన్వెన్షన్ సెంటర్లో పెద్దఎత్తున నిర్వహించనునట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ జాతీయ నేతలు, వివిధ రాష్ట్రాల చెందిన ముఖ్యమంత్రులు, ఉప ముఖ్యమంత్రులు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, వివిధ రాజకీయాల పార్టీల్లో ఉన్న రాజశేఖర్‌రెడ్డి సమకాలీకులు, ఆయన హయాంలో పనిచేసినటువంటి వివిధ శాఖల చెందినటువంటి అధికారులు, ఆయన అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారని ఆయన తెలిపారు. రాష్ట్రంలోని అన్ని జిల్లా, నియోజకవర్గ, మండల కేంద్రాల్లో వైఎస్ విగ్రహాలకు పూల మాలలను వేసి, సేవా కార్యక్రమాలు నిర్వహించి జయప్రదం చేయాలని కోరారు.

నోటు పుస్తకాలు, పలకలు పంపిణీ

ప్రజాశక్తి-పిసి పల్లి

మండలంలోని పెదఇర్లపాడు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శనివారం ఉచితంగా నోటు పుస్తకాలు, పలకలు పెన్సిళ్లు పంపిణీ చేసినట్లు ఎంఈఓ ఆర్ శ్రీనివాసులు తెలిపారు. మాదాసు రమేష్‌బాబు సహకారంతో పాఠశాల విద్యార్థులకు వీటిని పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదాసు చిన్న బ్రహ్మయ్య, మూలె మహేంద్ర, చింతగుంపల్లి ప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నట్లు తెలిపారు.

సైనిక లాంఛనాలతో జవానుకు అంత్యక్రియలు



పలువురు అధికారులు, ప్రజాప్రతినిధుల నివాళి



సైనిక లాంఛనాలతో ఆర్మీ జవాను భాష అంత్యక్రియలు

ప్రజాశక్తి - బాపట్ల

జమ్మూ కాశ్మీర్లో ఆర్మీ హవల్దార్‌గా విధులు నిర్వర్తిస్తూ గుండె పోటుతో మృతి చెందిన షేక్ రజ్జు బాషా (42) మృత దేహానికి బాపట్ల ఇస్లాంపేటలోని ముస్లిం స్మశాన వాటికలో సైనిక లాంఛనాలతో శనివారం అంత్యక్రియలు నిర్వహించారు. జమ్మూ కాశ్మీర్లో గుండె పోటుతో మృతి చెందిన రజ్జు భాష మృతదేహం శనివారం ఉదయం పట్టణంలోని భావపురి కాలనీలో ఆయన స్వగృహానికి ప్రత్యేక సైనిక వాహనంలో తరలించారు. జమ్మూ కాశ్మీర్లో ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ వీరమరణం పొందిన హవల్దార్ షేక్ రజ్జు భాషా మృత దేహానికి ప్రభుత్వ లాంచనాలతో అంత్యక్రియలు జరిగాయి. పట్టణంలో ఘనంగా జరిగిన అంతిమ యాత్రలో దేశ భక్తిని చాటే విధంగా జిల్లాలోని మాజీ సైనికులు, పుర ప్రజలు, అధికారులు, ప్రజా ప్రతినిధులు భారీ ర్యాలీలో నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్ పంపిన ప్రత్యేకమైన రీత్‌ను మిలటరీ కెప్టెన్ దీపక్ సింగ్, ఆర్‌డిఓ రవీందర్, శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మరాజు, సైనిక వెల్ఫేర్ జిల్లా అధికారి గుణ షీలా, డిఎస్పి మురళీకృష్ణ, సిఐ శ్రీనివాసులు, మాజీ సైనిక సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు, ఎంపీటీసీ తాంధ్ర సాంబశివరావు, షహీద్ సైనికుడు రజ్జు భాషా పార్థీవ దేహంపై ఉంచి జోహార్లు అర్పించారు. సికింద్రాబాద్ నుండి వచ్చిన ప్రత్యేక మిలటరీ దళాలు చేసిన కవాతు , గాల్లోకి జరిపిన కాల్పులతో రాజుభాష అంతిమ యాత్ర ముగిసింది. ముస్లిం సిద్ధాంతం ప్రకారం ఆర్మీ జవాను రజ్జు భాష మృత దేహానికి ఖననం నిర్వహించారు. ఉమ్మడి గుంటూరు జిల్లా సైనిక్ సంక్షేమ అధికారి గుణ షీలా రాజ్జు భాష కుటుంబ సభ్యులను పరామర్శించారు. గుండె పోటుతో ఆర్మీ జవాన్ మృతి శీర్షికన ఈనెల 5న ప్రజాశక్తిలో ప్రచురితమైన వార్త పాఠకులకు విధితమే. అంతిమ యాత్రలో జనసేన ఇన్‌ఛార్జి నామన వెంకట శివన్నారాయణ, గోలపల శ్రీనివాసరావు, మాజీ సైనికులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

డాక్టర్ బాబు జగజ్జీవన్‌రామ్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి - అద్దంకి

మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ నంబూరివారిపాలెంలోని జగజ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

వేమూరు : స్వతంత్ర సమరయోధులు, సంఘ సంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 38వ వర్ధంతి శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు నక్కా ఆనందబాబు తన క్యాంపు కార్యాలయంలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరిత విప్లవం, వ్యవసాయాన్ని ఆధునికరించడంలో జగ్జీవన్ రామ్ కృషి ఎనలేనిది అన్నారు. సామాజిక సమానత్వం కోసం అందరినీ ఏకతాటిపై నడిపించేందుకు ఆయన ఎంతో కృషి చేశారని కొనియాడారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి తన జీవితాన్ని అంకితం చేసిన వ్యక్తి జగ్జీవన్ రామ్ అని, వెనుకబడిన అణగారిన వర్గానికి అవిశ్రాంత కృషిచేసిన నిస్వార్థ శ్రామికుడని కొనియాడారు. ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ చైర్మన్ కత్తెర హేని క్రిష్టినా, కత్తెర సురేష్ కుమార్, గోళ్ళ అరుణ్ పాల్గొన్నారు.

అద్దంకి : స్వాతంత్ర్య సమరయోధులు, సంఘ సంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగజ్జీవన్‌రామ్ 38 వర్ధంతి సందర్భంగా రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో కట్టకింద పాలెంలోని జగజ్జీవన్ రామ్ విగ్రహానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ జగజ్జీవన్‌రామ్ దళిత, అణగారిన, బలహీన వర్గాల వారికి



జగజ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న మంత్రి గొట్టిపాటి

ఎంతో సేవ చేశారని అన్నారు. ఆయన నిర్వహించిన రైల్వే, రక్షణ, వ్యవసాయ తదితర మంత్రిత్వ శాఖలకు న్యాయం చేశారని అన్నారు. భారతదేశ చరిత్రలో ఒక సుస్థిర స్థానం నెలకొల్పారని పేర్కొన్నారు. సభలో రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య, ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, షేక్ మొహమ్మద్ రఫీ, సందిరెడ్డి శ్రీనివాసరావు, విగ్రహ కమిటీ అధ్యక్షులు జి యాకోబు, స్థానిక పెద్దలు స్టాలిన్ మాస్టర్, దేవసహాయం, సింగయ్య పాల్గొన్నారు.

రేపల్లె : సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని కృషి చేసిన సంఘ సంస్కర్త, స్వాతంత్ర్య సమర యోధులు, భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతి సందర్భంగా తెలుగుదేశం ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సెంటర్లోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు అనగాని శివప్రసాద్ మాట్లాడుతూ కుల రహిత సమాజం కోసం అణగారిన వర్గాల సంక్షేమం కోసం జీవితాంతం కృషి చేసిన సామాజిక కృషివలుడు డాక్టర్ బాబు జగజీవన్ రామ్ అని కొనియాడారు. భారత దేశ ఉప ప్రధానిగా తన పరిపాలన దక్షతతో అశేష భారతావనికి విశేష సేవలు అందించారని అన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం, దళిత సంఘాల నాయకులు, జగజీవన్ రామ్ విగ్రహ నిర్మాణ కమిటీ ప్రతినిధులు, ఎంఆర్‌పిఎస్, ఎంఎస్పి నాయకులు పాల్గొన్నారు.

నగరం : మండలంలోని ధూళిపూడి గ్రామంలో జగజ్జీవన్ రామ్ 38వ వర్ధంతి గ్రామంలో ఏర్పాటు చేస్తున్న బాబు జగజీవన్ రామ్ విగ్రహ ప్రాంగణం వద్ద విగ్రహ నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. జగజీవన్ రామ్ చిత్రపటానికి పంచాయితీ వార్డు మెంబర్ గోరికిపూడి సురేష్ పూలమాల వేసి నివాళి అర్పించారు. విగ్రహ కమిటీ ప్రతినిధి ఎన్ దేవయ్య మాట్లాడుతూ జగజీవన్ రామ్ దళిత బిడ్డగా జన్మించి అంచలంచలుగా ఎదిగి దేశంలో ఉన్నతంగా ఉండే ఉప ప్రధానిగా పనిచేయడం అభినందనీయమని అన్నారు. భారత స్వతంత్ర ఉద్యమంలో సైతం జగజీవన్ రామ్ చేసిన పోరాటం ఎనలేనిదని అన్నారు. ఆనాటి దేశ పరిస్థితులు భారత ప్రభుత్వ మంత్రిగా పనిచేసిన శాఖలకు సైతం విలువలను పెంచే విధంగా ముందుకు సాగిన మహనీయుడని కొనియాడారు. జగజీవన్ రామ్ చేసిన సంస్కరణల ఫలితంగానే నేటికీ కార్మిక శాఖ చట్టాలు కార్మికులకు బాసటగా నిలుస్తున్నాయని తెలిపారు. కార్యక్రమంలో అద్దేపల్లి రవీంద్ర, మాజీ ఉపసర్పంచ్ రాచబత్తుని పూర్ణచంద్రరావు, పొగడ దండ సుబ్బారావు, గోరికపూడి బాబురావు, పమిడిపాముల బొడ్డియ్య, వీర రాఘవులు పాల్గొన్నారు.

అన్ని మౌలిక సదుపాయాలతో అద్దంకిని అభివృద్ధి చేస్తాం..

(మొదటిపేజీ తరువాయి)

సముద్రం పాలై తాగునీటికి, సాగునీటికి సమస్య ఏర్పడిందన్నారు. అద్దంకి పట్టణ తాగునీటి అవసరం కోసం గుండ్లకమ్మలో అవసరమైన మేరకు కుంటలు తీసుకోవాలని, ఆ కుంటల సమీపంలో గానీ, దర్శి వెళ్లే రోడ్డులో ఉన్న బ్రిడ్జి వద్ద గానీ ఇసుకను తీయరాదని, అలా ఇసుక తరలించే వారిపై పోలీస్ సిబ్బంది, మున్సిపల్ అధికారులు ఉమ్మడిగా కఠినచర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వచ్చేది వర్షాకాలం కాబట్టి మంచినీటి పైపులైన్లు, ఫిల్టర్లు సక్రమంగా ఉండేలా చూసుకోవాలన్నారు. పైపుల లీకేజీల ద్వారా మురుగునీరు చేరి.. ప్రమాదమైన ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు. ప్రతి వార్డులోను పైపులైను పరిశీలించి తగిన మరమ్మతులు చేయాలని సూచించారు. పట్టణంలో ప్రధానంగా పారిశుధ్య సమస్య ఎక్కువగా ఉన్నట్లు తన దష్టికి వచ్చిందని కౌన్సిలర్లు, కమిషనర్, శానిటరీ ఇన్స్పెక్టర్ రోజుకు రెండు వార్డులు పరిశీలించి సమస్యలను గుర్తించి పరిష్కరించాలని ఆదేశించారు. అవసరమైతే పెద్ద డ్రెయిన్‌లలో ప్రొక్లయిన్లను ఉపయోగించి శుభ్రం చేయాలని చెప్పారు. ప్రధానంగా పట్టణంలో ప్లాస్టిక్ వినియోగం ఎక్కువగా ఉందన్నారు. అది తగ్గించగలిగితే పారిశుధ్య సమస్య పూర్తిగా పరిష్కారమైనట్లేనని చెప్పారు. అందుకు అనుగుణంగా మున్సిపల్ అధికారులను, ప్రజలను, వ్యాపారులను చైతన్యం చేసి ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలన్నారు. పట్టణ విస్తరణకు అనుగుణంగా లోవోల్టేజ్ సమస్య తగ్గించేందుకు మూడు సబ్‌స్టేషన్ల ఏర్పాటు అవసరమని ప్రతిపాదనలు వచ్చాయన్నారు. స్థలాలు పరిశీలన చేసి.. వాటి వివరాలను వెంటనే పంపించాలని ఆదేశించారు. పట్టణంలో ఉన్న ట్రాఫిక్ సమస్యను తగ్గించేందుకు కాలువ కట్ట మీదుగా మినీ బైపాస్ రోడ్డు వేయాలని గతంలో ప్రతిపాదనలు చేశామని, వాటిని వెంటనే అమలులోకి వచ్చేలా తగిన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని ఆదేశించారు. కాలువ కట్టపై నివసించే కుటుంబాలను గుర్తించి వారికి ప్రత్యామ్నాయ మార్గాలు కూడా చూడాలన్నారు. నాబార్డ్ నిధులతో రూ.83 కోట్లతో తమ్మవరం నుండి అద్దంకి పట్టణానికి తాగునీటి కోసం పైపులైను ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణానికి మంజూరు జరిగిందని, ఆ పనులు చాలా నత్తనడకన సాగుతున్నాయని, పనులు వేగంగా జరిగేలా సంబంధిత కాంట్రాక్టర్‌తో మాట్లాడాలని, అవసరమైతే ఆ కాంట్రాక్టర్ తనతో మాట్లాడి పనులు వేగంగా జరిగేలా చూడాలన్నారు. పాత ప్రభుత్వం చేపట్టిన పనులను అడ్డుకోవడం ఆటంకం కలిగించటం ఈ ప్రభుత్వం ఉద్దేశ్యం కాదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఒకే రోజు అన్న క్యాంటీన్లు ప్రారంభమవుతాయని అందుకు అనుగుణంగా అద్దంకిలో ఉన్న అన్న క్యాంటీన్లను సిద్ధం చేయాలని మున్సిపల్ అధికారులను సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తోపాటు వివిధ శాఖల జిల్లాస్థాయి, డివిజన్‌ల స్థాయి అధికారులు పాల్గొన్నారు. మున్సిపల్ కౌన్సిలర్లతో పాటు అద్దంకి పట్టణానికి చెందిన టిడిపి నాయకులు చిన్ని శ్రీనివాసరావు, కాకాని అశోక్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

టిడిపి వారితో ఐదో వార్డు కౌన్సిలర్ దేసు పద్మష్

అద్దంకి పురపాలక సంఘంలో 20 మంది కౌన్సిలర్లు ఉన్నారు. గతంలో వైసీపీ ప్రభుత్వంలో చైర్‌పర్సన్‌గా వైసిపికి చెందిన ఎస్తేరమ్మ ఎన్నికైంది. తాజాగా తెలుగుదేశం పార్టీ అధికారంలో రావడంతో కొంతమంది వైసీపీ కౌన్సిలర్లు టిడిపితో జతకట్టారు. శనివారం ఐదవ వార్డ్ కౌన్సిలర్ దేసు పద్మష్ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పురపాలక సంఘ కార్యాలయంలో అధికారులతో సమన్వయ సమావేశం జరుగుతున్న సమయంలో టిడిపి కౌన్సిలర్లు వరుసగా కూర్చున్న సమయంలో.. టిడిపి నాయకులతో కలసి వచ్చి మంత్రికి శుభాకాంక్షలు తెలిపి తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్ల వద్ద కూర్చున్నారు.

మత్స్యకారుల భృతి ఇవ్వాలి

ప్రజాశక్తి - చీరాల



జిల్లా కన్వీనర్ పి కొండయ్య

మత్స్యకారులకు వేట నిషేధ కాలంలో ఇచ్చే భరోసా రూ.10వేల నగదును మత్స్యకారులకు వెంటనే అందించాలని చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ పి కొండయ్య శనివారం డిమాండ్ చేశారు. వేట నిషేధకాలంలో మత్స్యకారులకు ప్రతి ఏటా మే నెలలో ప్రభుత్వం రూ.10వేలు ఇచ్చేదని తెలిపారు. నిషేధ కాలంలో మత్స్యకారుల కడుపు నింపటానికి ఈ బృతి ఉపయోగపడేదని అన్నారు. రెక్కాడితే కానీ డొక్కాడని నిరుపేద మత్స్యకారులకు జూలై వచ్చిన భరోసా ఇంత వరకు రాలేదని మత్స్యకారులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. గడచిన రెండు నెలలు పని లేక పెద్ద ఎత్తున అప్పులు పాలై దిక్కు తోచని స్థితిలో ఉన్నారని అన్నారు. ప్రభుత్వం తక్షణమే మత్స్యకార బృతి పంపిణీ చేస్తే కొంత ఉపశమనంగా ఉంటుందని అన్నారు. ఎన్నికల నిబంధనల సాకుతో ఆగిన మత్స్యకార భరోసా ఇస్తారనే నమ్మకం కరువైందని అన్నారు. తక్షణ ప్రభుత్వం స్పందించి మత్స్యకారుల వేటనిషేధ కాల బృతి ఇవ్వాలని కోరారు.



నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తున్న బట్ట మోహనరావు

నిత్యవసర వస్తువులు పంపిణీ

ప్రజాశక్తి - వేటపాలెం

కుటుంబ సభ్యుల అనాధరణ గురైన మహిళకు నిత్యవసర వస్తువులు శనివారం పంపిణీ చేశారు. మండలంలోని రామన్నపేట పంచాయతీకి చెందిన గడ్డం తేజస్విని కుటుంబ సభ్యుల నిరాధరణకు గురైన గర్భిణీ స్త్రీ విషయం తెలుసుకున్న బట్ట మోహనరావు, పుష్పవల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆమెకు నిత్యావసర వస్తువులు అందజేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ బట్ట మోహనరావు, పత్తిపాటి భాస్కర్, బండారు ప్రసాద్, గుత్తి పరంజ్యోతి, కొంపల శ్రీనివాస్ పాల్గొన్నారు.



ఆనందబాబును అభినందిస్తున్న ఎంపీడీఓ, సిబ్బంది

ఆనందబాబుకు అభినందనలు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

శాసన సభ్యులు, మాజీ మంత్రి నక్క ఆనందబాబును ఆయన క్యాంపు కార్యాలయంలో ఎంపిడిఒ మల్లిఖార్జున రావు, ఎఒ జలజ, కార్యాలయ సిబ్బంది కలిసి శనివారం అభినందించారు. ఎన్నికల ఫలితాల అనంతరం తొలిసారిగా ఆయనను కలసి షాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందజేశారు. ఈసందర్భంగా సిబ్బందికి ఆనందబాబు వివిధ సూచనలు చేశారు. ప్రజలకు అందుబాటులో ఉండి అధికారులు, కార్యకర్తలు, గ్రామాల్లో నాయకులు సమన్వయంతో సేవలు అందించాలని సూచించారు. కార్యాలయం ద్వారా జరిగే కార్యకలాపాలు ప్రజలకు మేలు జరిగే విధంగా ఉండాలని అన్నారు. సమస్యలపై వచ్చే ప్రజలను తిప్పించుకోకుండా చిత్తశుద్ధితో పనిచేయాలని అధికారులకు సూచించారు. చట్టాలు చెప్పి తిప్పించుకోకుండా సమస్యల పరిష్కారానికి మార్గం ఆలోచించి సృజనాత్మకంగా పనిచేయాలని ఆదేశించారు. ఆ మేరకు ప్రతి ఒక్కరూ కృతనిచ్చేయంతో పనిచేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్యాలయ సహాయకులు, కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

సంపూర్ణత అభియాన్ లక్ష్యాలను సాధిద్దాం

టిడిపి యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

సంపూర్ణత అభియాన్ లక్ష్యాలను సమన్వయంతో సాధిద్దామని టిడిపి యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు అన్నారు. శనివారం యర్రగొండ పాలెం ఆస్పిరేషనల్ బ్లాక్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంబేద్కర్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన సభకు డిఎల్‌డివో బివిఎన్ సాయికుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా గూడూరి ఎరిక్షన్‌బాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నీతి ఆయోగ్‌లో భాగంగా వెనుకబడిన యర్రగొండపాలెం మండలాన్ని ఆస్పిరేషనల్ బ్లాక్‌గా గుర్తించడం పట్ల భారత ప్రధాని నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలిపారు. వెనుకబడిన ఈ ప్రాంతంలో ఆరోగ్యం, విద్య, వైద్యం, వ్యవసాయం, స్వయం సహాయక సంఘాల అభివృద్ధి, మహిళలు, శిశువుల సంక్షేమం తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. సంపూర్ణత అభియాన్‌లో యర్రగొండపాలెం మండలాన్ని ప్రథమ స్థానంలో నిలిపేందుకు అధికారులు సమష్టిగా కృషి చేయాలని కోరారు. గర్భం దాల్చిన మహిళల వివరాలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ హాస్పిటల్స్‌లో నమోదు చేయాలని, ప్రతి నెలా సమయాను సారంగా పరీక్షలు చేయించుకొని, పౌష్టికాహారం, మందులు సకాలంలో తీసుకునేలా అవగాహన కల్పించాలని కోరారు. డయాబెటిస్, హైపర్ టెన్షన్ వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు వైద్యశాలకు వెళ్లి పరీక్షలు చేయించుకునేలా అధికారులు వివరించాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులకు పోషక విలువలు కలిగిన ఆహారం అందించాలని, గర్భస్థ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేయాలని సూచించారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి, విద్య, వైద్యం, ఐసీడీఎస్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. విద్యార్థినులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వర్థంతి సందర్భంగా జగ్జీవన్ రామ్, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు ర్పించారు. అనంతరం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర పరిశీలకులు ప్రదీప్, సీపీవో వెంకటేశ్వర్లు, సీఈవో మాధురి, డిఆర్‌డిఏ పీడీ టి వసుంధర, జిల్లా వ్యవసాయాధికారి ఎస్ శ్రీనివాసరావు, డిఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ సురేష్ కుమార్, డిఎల్‌డివో బివిఎన్ సాయికుమార్, ఐటిడిఏ ఏపీవో సురేష్ కుమార్, ఎంపిడివో వైవీ నాగేశ్వర ప్రసాద్, తహశీల్దారు సోమ్లా నాయక్, ఐకెపి ఏసీ లక్ష్మిరెడ్డి, ఈవోఆర్డీ రాజశేఖర్‌రెడ్డి, ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ దేవర యాదిద్య, వెంకటాద్రిపాలెం ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ వి కోటా నాయక్, ఎంఈవోలు ఆంజనేయులు, మల్లూ నాయక్‌తో పాటు అన్ని శాఖల అధికారులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.


స్టాల్స్‌ను పరిశీలిస్తున్న టిడిపి ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు

కౌన్సిల్ సమావేశంలో ఎమ్మెల్యే ముత్తుముల

ప్రజాశక్తి-గిద్దలూరు

పట్టణంలోని గిద్దలూరు నగర పంచాయతీ కార్యాలయంలో మున్సిపల్ ఛైర్మన్ అధ్యక్షతన నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి పాల్గొ న్నారు. శాసనసభ్యులుగా ఎన్నికైన అనంతరం మొదటిసారిగా హాజరైన ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి కౌన్సిల్ ఎక్స్‌అఫీషియో మెంబర్‌గా ప్రమాణ స్వీకారం చేశారు. కౌన్సిల్ తీర్మానంలోని అంశాల ను పరిశీలించి వాటికి ఆమోదం తెలియచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపై ప్రతి ఒక్కరూ స్పందించి, వెంటనే పరిష్కారం చేయాలని, పదవులు అలంకరణ కాదని, ప్రజలు మనకు ఇచ్చిన బాధ్యత అని, ఆ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించినపుడే ప్రజల మన్ననలు పొందగలమని అన్నారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు నగర పంచాయతీ కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

కొనసాగుతున్న కార్మికుల ఆందోళన

ప్రజాశక్తి-కొమరోలు

కొమరోలు పంచాయతీ కార్యాలయంలో పారిశుధ్య కార్మికుల ఆందోళన 5వ రోజుకు చేరింది. తమకు 30 నెలల జీతాలు అందకపోవడంతో ఇబ్బంది పడుతున్నామని పంచాయతీ పారిశు ధ్య కార్మికులు వాపోతున్నారు. గ్రామ సర్పంచ్, అధికారులు రాజకీయాలు చేస్తున్నారని, 5 రోజులుగా దీక్ష చేస్తున్నా పట్టించుకోవటం లేదని వాపోతున్నారు. జీతాలు మంజూరు చేసేవరకు తాము సమ్మె విరమించే ప్రసక్తే లేదని తెలిపారు. గ్రామ సర్పంచ్ జీతాలు మంజూరు చేయకుంటే మూకుమ్మడిగా ఉరి వేసుకోవటానికైనా సిద్ధమే అని తెలిపారు. గ్రామ సర్పంచ్.. పారిశు ధ్య కార్మికుల జీతాలు దోచుకొని తినటం అన్యాయమని ప్రజలు అంటున్నారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు రాష్ట్రీయ రహదారిపై బైఠాయించి కార్మికుల జీతాలు వెంటనే చెల్లించాలని నినాదాలు చేశారు. సిపిఎం నాయకురాలు అంజమ్మ మాట్లాడుతూ స్వచ్ఛభారత్ కార్మికులకు, పంచాయతీ కార్మికులకు వెంటనే వేతనాలు చెల్లించని యెడల ఈ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్మిక వేతనాలు వెంటనే చెల్లించి వారిని విధులలోకి వెళ్లే విధంగా ప్రోత్సహించి గ్రామాన్ని శుద్ధి చేయించి ప్రజల ఆరోగ్యాలు కాపాడాలని ఆమె కోరారు.


నిరసన దీక్ష కొనసాగిస్తున్న పారిశుధ్య కార్మికులు

విద్యార్థులకు దోహదపడేలా ఉపాధ్యాయుల శిక్షణ

ప్రజాశక్తి-మార్కాపురం

ఇప్పుడు ఉపాధ్యాయులు తీసుకున్న శిక్షణ తరగతి గదిలో విద్యార్థుల ప్రతిభకు దోహద పడేలా ఉండాలని టీచ్ టూల్ శిక్షణ తరగతుల కోర్స్ రాష్ట్ర అబ్జర్వర్, ఎస్‌సిఇఆర్‌టి ప్రొఫెసర్ ఎం సోమశేఖర బ్రహ్మానందం సూచించారు. స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల వేదికగా జరుగుతున్న శిక్షణ తరగతులను ఆయన శనివారం పరిశీలించారు. ఈ సందర్భం గా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం చంద్రశేఖరరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సోమ శేఖర బ్రహ్మానందం మాట్లాడుతూ ఉపాధ్యా యుల ప్రవర్తన మార్పు.. తద్వారా విద్యార్థులలో దాగివున్న ప్రతిభకు తగిన ప్రోత్సాహం ద్వారా గ్లోబల్ సిటిజన్స్‌గా అభివృద్ధి చెందేలా చేయడానికి ఎంతో ఉపయుక్తంగా ఈ శిక్షణ ఉంటుంది అని పేర్కొన్నారు. ప్రతి ఉపాధ్యాయు డు విద్యార్థులను తమ మాటల ద్వారా.. బోధన ద్వారా... కృత్యాల ద్వారా ఆకట్టుకుని ప్రభావ శాలిగా వారి భావి జీవితానికి గొప్ప చుక్కానిలా మారటం ఉపాధ్యాయులకు దక్కిన గొప్ప అదృష్టమన్నారు. ఆ పాఠశాల ప్రధానోపాధ్యా యులు, కోర్సు డైరెక్టర్ మునగాల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్‌లుగా సిహెచ్ శ్రీనివాసులు, పి వెంకటే శ్వర్లు, ఏ శ్రీనివాసులు, నాగరాజు, నరసింహా రావు వ్యవహరించారు. శిక్షణ తరగతుల్లో వివిధ మండలాల నుంచి ఎంపికైన ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

మిగిలిపోయిన సీట్ల కోసం దరఖాస్తు చేసుకోవాలి

ప్రజాశక్తి-దర్శి

దర్శి, తాళ్లూరు, మారెళ్ల ఎస్సీ హాస్టల్లో మిగిలిపోయిన సీట్లు కోసం దరఖాస్తులు చేసుకోవాలని దర్శి ఏఎస్‌డబ్ల్యూఓ ఎస్‌కె రబియా బేగం తెలిపారు. శనివారం ఆమె మాట్లాడుతూ దర్శి బాయ్స్ హాస్టల్-2లో 100 సీట్లకు గాను 50 సీట్లు మిగిలి పోయాయని, తాళ్లూరులో కూడా 100 సీట్లకు గాను 50 శాతం సీట్లు మిగిలిపోయాయని, ముండ్లమూరు మండలం మారేళ్లలో 25 సీట్లు మిగిలిపోయాయని, వాటికి ఆ పరిధి లోని పాఠశాలలో ఎస్సీ విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవా లని ఆమె తెలిపారు. ఈ నెల 20 తేదీ లోపు దరఖాస్తులు చేసుకోవాలని ఆమె కోరారు. ఈ అవకాశాన్ని ఆ పరిధిలోని ఎస్సీ విద్యార్థులు ఉపయోగించుకోవాలి అన్నారు.


మాట్లాడుతున్న ఏఎస్‌డబ్ల్యూఓ రబియా బేగం

నేడు భగత్ సింగ్ వెల్ఫేర్ అసోసియేషన్

కార్యాలయానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-కొండపి

మండలంలోని పెరిదేపి గ్రామంలో భగత్ సింగ్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయానికి శంకుస్థాపన ఆదివారం ఉదయం 10 గంటలకు ఉంటుందని నిర్వాహకుడు మల్లెల రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి, శంకుస్థాపకులుగా అంబేద్కర విజ్ఞాన కేంద్రం చారిటబుల్ ట్రస్ట్ కార్యదర్శి వి శ్రీనివాసరావు హాజరవుతున్నారని తెలిపారు. మొక్కలు పంపిణీ కార్యక్రమాన్ని ఐఏఎస్ బొల్లిపల్లి వినూత్న, విశిష్ఠ అతిథులుగా గోల్కొండ పి సైదులు, వెంకటరమణ ఆసుపత్రి డాక్టర్ కె చంద్రశేఖర్, గుంటూరు ఉదయ్ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ ఎం రామకృష్ణారెడ్డి, ఒంగోలు శ్రీరామ్ సూపర్ స్పెషలిటీ ఆసుపత్రి డాక్టర్ చాపల వంశీకృష్ణ, ఉర్దూ సెంట్రల్ యూనివర్సిటీ డాక్టర్ జివి రత్నాకర్, ప్రముఖ పారిశ్రామికవేత్త చింతల వెంకటేశ్వర్లు, వీరితో పాటు ఇంకా వివిధ రంగాల ప్రముఖులు పాల్గొంటారని తెలిపారు.

అతిసార నివారణ కోరుతూ ర్యాలీ

ప్రజాశక్తి-సంతనూతలపాడు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన అతిసార నివారణ కార్యక్రమం సందర్భంగా మండలంలోని చిలకపాడు గ్రామంలో శనివారం హైస్కూల్ విద్యార్థులతో అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా సీజనల్ వ్యాధులు వాటి నివారణ చర్యల గురించి అవగాహన కల్పించారు. అతిసారను ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు, జింక్ టాబ్లెట్ వినియోగం ద్వారా అదుపులోకి తేవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రావ్య, హైస్కూల్ విద్యార్థులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.


హైస్కూల్ విద్యార్థులతో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం



జగ్జీవన్‌రామ్‌కు నివాళి అర్పిస్తున్న పాఠశాల సిబ్బంది

జగ్జీవన్ రామ్‌కు నివాళి

ప్రజాశక్తి-కొమరోలు

కొమరోలు మండలం అల్లీనగరం శ్రీమునగనూరి వెంకటసుబ్బయ్య అండ్ సన్స్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామి అధ్యక్షతన జగ్జీవన్ రామ్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి జోహార్లు తెలియ జేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామి మాట్లాడుతూ జగ్జీవన్‌రామ్ స్వాతంత్ర్య సమరయోధుడు, ఉప ప్రధానిగా, ఎంపీగా, కేంద్ర మంత్రిగా పనిచేసిన వ్యక్తి అని తెలిపారు. పలు సామాజిక ఉద్యమాలు, స్వాతంత్ర్య పోరాటం, ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని ప్రజల కోసమే జీవించిన మహానుభావుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎన్‌వి నారాయణ, కోటేశ్వరరావు, సుజాత, ప్రకాశరావు, చంద్రమోహన్, గురవయ్య, బాలాజీ, రసూల్‌బి, విద్యార్థులు పాల్గొన్నారు.

పొదిలి: డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు స్థానిక నాయకులు ఘనంగా నిర్వహించారు. స్థానిక ఏబిఎం పాఠశాల వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. జగ్జీవన్‌రామ్ స్వాతంత్ర్య సమరయోధుడిగా, కేంద్ర మంత్రిగా, దేశ ఉప ప్రధానిగా దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని పలువురు వక్తలు కొనియా డారు. ఈ కార్యక్రమంలో పొదిలి మండల దళిత నాయకులు సురేష్, ముక్కర కిరణ్, పందిటి రవి, ఆదిమూలపు రవి, కరేటి అశోక్ కుమార్, ఖయ్యూమ్, ఖుద్దుస్, బూదాల కమలాకర్, నెహెమియా, ఠాగూర్ నాగేశ్వరరావు, గాలిముట్టి నరసింహారావు, రవి, నాగులు, సామేలు, బెంజిమాన్, ఆనంద్, ఎలీషాబాబు, అంతోని, ఆరోను, ఐజాక్, పందు, చైతన్య పాల్గొన్నారు.

శింగరాయకొండ: శింగరాయకొండ మండలం కలికివాయ ఆదిఆంధ్ర కాలనీ యూత్ ఆధ్వర్యంలో ఆ గ్రామ నాయకులు ప్రేమల బాబురావు అధ్యక్షతన శనివారం ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, భారత మాజీ ఉపప్రధాని డాక్టర్ బాబూ జగజీవన్‌రావ్ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి మాజీ సర్పంచ్, టీడీపీ సీనియర్ నాయకులు మందలపు గాంధీచౌదరి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబు జగజీవన్‌రావు ఏప్రిల్ 5వ తేదీ 1908లో జన్మించారన్నారు. ఎన్నో కష్టాలు పడి ఉన్నత విద్యాభ్యాసం పూర్తి చేశారని తెలిపారు. భారతదేశానికి స్వతంత్రం కోసం బ్రిటిష్ వారితో పోరాడిన యోధుడని కొనియాడారు. భారత కేంద్ర కార్మిక మంత్రిగా పని చేస్తూ కార్మికుల సంక్షేమం కోసం అనేక చట్టాలు తెచ్చారన్నారు. 6 జూలై 1986 తేదీ అనారోగ్యంతో మరణించారని తెలిపారు. హక్కుల కోసం అడుక్కోకుండా పోరాడి సాధించుకోవాల్సిన బాధ్యత దళితులపై ఉందని వారు ఉద్ఘాటించారు. టీడీపీ నాయకులు సుదర్శి ప్రసాద్‌రావు, ప్రేమల బాబురావు, ప్రేమల మల్లికార్జున్, భాస్కర్, చిన్నబ్రహ్మయ్య, రావినూతల భాస్కర్, నర్సింగరావు, పొనుగోటి సుందర్‌రావు, ప్రేమల సాంసంగ్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్‌ఆర్ జయంతి నిర్వహించాలి

ప్రజాశక్తి-దర్శి

దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలు ఈ నెల 8వ తేదీన జరుగుతాయని, వాటిలో వైసిపి శ్రేణులు పాల్గొనాలని ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి కోరారు. ఆ వేడుకల్లో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, తాను గడియార స్తంభం సెంటర్లో పాల్గొంటామని ఆయన తెలిపారు. నియోజకవర్గంలోని మండల పార్టీ అధ్యక్షులు, ఎంపీపీలు, జడ్‌పిటిసిలు, సర్పంచులు, ఎంపీటీసీలతోపాటు ఆయా గ్రామాల వైసిపి నాయకులు అందరూ ఆయా గ్రామాలలో ఉన్న వైఎస్‌ఆర్ విగ్రహాలకు కొత్తగా పెయింట్ వేసి ఆ రోజున కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు.



ముఖ్యమంత్రి చిత్రపటాలను ఏర్పాటు చేస్తున్న అధికారులు

పంచాయతీ ఆఫీసులో చిత్రపటాల ఏర్పాటు

ప్రజాశక్తి - వేమూరు

మండలంలోని పెరవలిపాలెం పంచాయతీ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బాపట్ల ఎంపి తెన్నేటి కృష్ణ ప్రసాద్, శాసన సభ్యులు నక్కా ఆనందబాబు చిత్రపటాలను ఏర్పాటు చేశారు. ప్రభుత్వం ఈపాటికే ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఫోటోలను ఏర్పాటు చేయాలని చేసిన మేరకు వీటిని ఏర్పాటు చేసినట్లు టిడిపి, జనసేన నాయకులు పేర్కొన్నారు. కాగా పంచాయతీ కార్యాలయ సిబ్బంది ద్వారా వీటిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



రేషన్ బియ్యం నిల్వలు స్వాధీనం చేసుకున్న అధికారులు

రేషన్ దుకాణాలపై అధికారుల దాడి

ప్రజాశక్తి - చిన్నగంజాం

గ్రామంలోని 3వ నెంబరు రేషన్ షాపు నడుపుతున్న పాదర్తి దేవదాస్ కుమార్‌కు చెందిన రేషన్ షాపులో 21.25 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని రెవెన్యూ అధికారులు శనివారం స్వాధీనం చేసుకున్నారు. లబ్ధిదారులకు పంచకుండా అక్రమంగా నిలువచేసిన ఈ రేషన్ బియ్యాన్ని తమకు అందిన సమాచారం మేరకు స్వాధీనం చేసుకున్నట్లు డిప్యూటీ తహశీల్దారు గీతారాణి తెలిపారు. అక్రమంగా నిల్వ ఉంచిన డీలర్‌పై 6ఎ కేసు నమోదు చేసినట్లు తెలిపారు.



రహదారి సర్వే చేస్తున్న సర్వేయర్ శ్రీనివాసరావు

పెసర్లంక నుండి మద్దిగూడెం రోడ్డు సర్వే

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని పెసర్లంక డీకే జెడ్‌పి ఉన్నత పాఠశాల నుండి పెదలంక మధ్య గూడెం వరకు రహదారిని శని వారం సర్వే నిర్వహించారు. ఈ రహదారికి ఇరు వైపులా పోరంబోకు స్థలాన్ని ఆక్రమించుకొని గడ్డివాములు, పశు వుల పాకాలు వేసి ప్రజల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలగడంతో గ్రామస్తులు సర్వే నిర్వహించాలని ఇటీవల తహశీల్దారుకు వినతి పత్రం అందజేశారు. దీనిని పురస్క రించుకొని సర్వేయర్ బి శ్రీనివాసరావు గ్రామ సర్వేయర్లతో కలిసి కొలతలు తీసి హద్దులు గుర్తించారు. ఈ కొలతలు ప్రకారం పలుచోట్ల పోరంబోక స్థలంలో ఆక్రమణలు ఉన్నట్లు వెలుగు చూశాయి. కాగా ఆక్రమణ దారులకు సోమవారం నోటీసులు జారీ చేసి కాళీ చేయించనున్నట్లు సర్వేయర్ తెలిపారు. ఈ రహదారికి ఇరువైపులా పర్మినెంట్ కట్టడాలు, హెూటళ్లు, చికెన్ స్టాల్స్ ఇతర దుకాణాలు నిర్మించుకొని ఆక్రమించుకోవడంతో ఉన్నత పాఠశాలకు వెళ్లే విద్యార్థులకు ఇబ్బంది పడుతున్న దృష్ట్యా గ్రామస్తులు హ్యూమన్ రైట్స్ కమిషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ బాబు, ఎమ్మార్పీఎస్ నాయకులు నందిపాముల నాగేశ్వ రరావు దృష్టికి తీసుకువెళ్లారు. తాహల్దాశీరును కలిసి సర్వే నిర్వహించాలని అర్జీ దాఖలు చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బి పుష్పలత, వీఆర్వో జకరయ్య, పలువురు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ప్రపంచ జూనోసిస్ దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి - కర్లపాలెం

స్థానిక పశు వైద్యశాల నందు ప్రపంచ జూనోసిస్ దినోత్సవం వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పశువైద్యశాల నందు ఉచితంగా రేబిస్ నిరోధక టీకాలు, కుక్కల యాజమాన్యులకు డాక్టర్ రేచల్ దివ్య అవగాహన కల్పించారు. 30కిపైగా పెంపుడు కుక్కలకు ఉచితంగా టీకాలు వేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పిట్ల వేణుగోపాలరెడ్డి, టిడిపి ప్రధాన కార్యదర్శి పిట్ల వసంతరెడ్డి, ఐటిడిపి నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఆట్ల బాల శంకరరెడ్డి, మహేష్, రాజేష్, మోహనకృష్ణరెడ్డి, రహంతున్నీషా, అబ్దుల్, శ్రీనివాసాచార్యులు పాల్గొన్నారు.

సంతమాగులూరు : స్థానిక పశు వైద్యశాల్లో ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా పశు సంవర్ధక శాఖ ఎడి ప్రభాకరరెడ్డి ఆధ్వర్యంలో 60 కుక్కలకు ఉచితంగా యాంటీ రేబిస్ టీకాలను పశు వైద్య సిబ్బంది శనివారం వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశు పక్షాదుల నుండి మనుషులకు సంక్రమించే జూనోటిక్ వ్యాధుల ఆధారంగా ప్రముఖ శాస్త్రవేత్త లూయిస్ పాశ్చర్



జూనోసిస్ వ్యాధులపై అవగాహన కల్పిస్తున్న డాక్టర్ రేచల్ దివ్య

పిచ్చికుక్క కాటు భారిన పడిన ఒక బాలుడికి టీకామందు ఇచ్చి బ్రతికించిన రోజు ఇదే కావడం వల్ల జులై 6న ప్రపంచ వ్యాప్తంగా జూనోసిస్ దినోత్సవం జరుపుకుం టామని వివరించారు. పశు పక్షాదులతో మెలిగె పశు వైద్యులు, రైతులు, పెంపుడు జంతువులతో సన్నిహితంగా ఉండే వారికి ఎక్కువగా ఈ వ్యాధులు సంక్రమిస్తాయని అన్నారు. జూనోటిక్ వ్యాధులపై అవగాహన పెంచుకొని తగిన నివారణ చర్యలు తీసుకోవాలని సూచించారు.

గ్యాస్ కంపెనీలో అక్రమ వసూళ్లు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

వినియోగదారుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని స్థానిక సాయి జ్యోతి గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు అక్రమ వసూళ్లు చేస్తున్నట్లు వినియోగదారులు ఆరోపి స్తున్నారు. ఏజెన్సీ పరిధిలోని వివిధ గ్రామాల్లో ఈకెవైసీ అప్డేట్ చేసేందుకు గత కొన్ని నెలలు క్రితం సిబ్బందిని ఏర్పాటు చేశారు. అక్కడక్కడ కొన్ని గ్రామాల్లో ఇంటి వద్దకే వెళ్లి ఈకేవైసీ అప్డేట్ చేయించారు. అదే రీతిలో ప్రతి విని యోగదారుడి ఇంటికి వెళ్లి గ్యాస్ నెంబర్‌తో లింక్ అయినా ఫోన్ నెంబర్ ద్వారా సిస్టంలో అప్లోడ్ చేసి ఫోన్ నెంబర్‌కు వచ్చిన ఓటీపీని ఎంటర్ చేస్తే ఈ కేవైసీ పూర్తవుతుంది. ఈ పని మొత్తం గ్యాస్ కంపెనీనే నిర్వహించాల్సి ఉంది. వినియోగ దారులను గ్యాస్ కంపెనీకి రప్పించి ఈకేవైసీ చేపట్టారు. అంతవరకు బాగానే ఉంది. కానీ తప్పనిసరిగా గ్యాస్ కంపెనీ వద్దనే సురక్ష ట్యూబు కొనుగోలు చేయాల్సి ఉందని, దానిని కొనుగోలు చేస్తేనే ఈకేవైసీ చేస్తామని చెబుతూ రూ.200 నుండి రూ.300 చొప్పున అక్రమంగా వసూళ్లకు పాల్పడుతున్నట్లు చెబుతున్నారు. ఈ కేవైసీ చేయించకపోతే ప్రభుత్వం ప్రకటించిన ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లు వచ్చే పరిస్థితి లేదని వినియోగ దారులను భయపెడుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. అక్కడున్న కొంత మంది సిబ్బంది భయపెడుతుండటంతో చేసేదేమీ లేక సొమ్ము చెల్లించి సురక్ష టూబ్ కొనుగోలు చేసుకుని వెనుతిరగక తప్పడం లేదని అంటున్నారు. వీరంతా వారి చుట్టుపక్కల వారికి విషయాన్ని చెప్పడంతో వారు భయపడి కంపెనీ వద్దకే వచ్చి రోజులు తరబడి పడి



గ్యాస్ కంపెనీ వద్ద గుమి కూడిన వినియోగదారులు

గాపులు కాస్తూ ఈకేవైసి పూర్తి చేయించుకుని సొమ్మును చెల్లించి ట్యూబు కొనుగోలు చేసుకుని వెళుతున్నారు.

ఈపాటికే అనేకసార్లు అక్రమ వసూళ్లు

సాయి జ్యోతి ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు ప్రతి ఏట ఏదో రూపంలో వినియోగదారులను అదిరించి, బెదిరించి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల ముందు ప్రకటించిన మూడు సిలిండర్ల ఉచిత పథకాన్ని అడ్డం పెట్టుకొని వినియోగ దారులను ఇబ్బందుల పాలు చేస్తూ వసూళ్లు చేసుకుంటున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై తహశీల్దారు ఐ మునిలక్ష్మి మాట్లాడుతూ ఈకేవైసీ చేయాల్సిన బాధ్యత గ్యాస్ కంపెనీ వారిదేనని అన్నారు. మూడు సిలిండర్లకు సంబంధించి ప్రభుత్వ విధివిధానాలు ఖరారు కాలేదని, గ్యాస్ కంపెనీ చేపట్టిన విధానంపై పరిశీలించి చర్యలు తీసుకుంటామని అన్నారు.

బరితెగించిన ఇసుక అక్రమార్కులు

దళితుల భూములను వదలని వైనం

ప్రజాశక్తి - చిన్నగంజాం

మండలంలో ఇసుక అక్రమార్కులు విజృం భిస్తున్నారు. దళితుల భూములకు సైతం ప్రొక్లైనర్లు, జెసి బిలతో ఇసుక కొల్లగొట్టే పనిలో ఉన్నారు. మండలంలోని కడవకుదురు రైల్వే ఓవర్ బ్రిడ్జికి తూర్పు వైపు ఉన్న దళితుల స్థలాల్లో గత ప్రభుత్వ హయాంలో వేలాది వాహ నాలతో అక్కడ ఉన్న పట్టాలు పొందిన దళితులను భయ భ్రాంతులకు గురి చేసి అక్రమార్కులు ఇసుక కొల్లగొట్టారు. ప్రభుత్వం మారిన తర్వాత తమ భూములకు రక్షణ ఏర్పడుతుందని దళితులకు నిరాశ ఎదురైంది. మళ్లీ ఇసుక అక్రమార్కులు అధికార పార్టీ పేరు చెప్పి కొల్లగొట్టడం శని వారం నుంచి ప్రారంభించారు. కడవ కుదురు గ్రామం లోని సర్వే నంబర్ 827, 828, 829లో కొన్నేళ్ళ క్రితం ఎస్టీలకు ప్రభుత్వం స్థలాలు మంజూరు చేసింది. ఈ స్థలా ల్లో గత ప్రభుత్వ హయాంలో కొంత మంది పెద్దలు నకిలీ పట్టాలు సృష్టించుకుని దళితులను బెదిరించి ఇసుక కొల్ల గొట్టడం ప్రారంభించారు. దీనిపై అధికారులకు అనేక ఫిర్యాదులు వెళ్లినప్పటికీ పట్టించు కోలేదు. ప్రస్తుతం ప్రభుత్వ మారడంతో తమ భూములకు రక్షణ ఏర్పడు తున్న దళితుల ఆశలకు నీళ్లు చల్లినట్లు అయింది. కొత్త ప్రభుత్వం వచ్చీ రాగానే అదే దళితుల భూముల్లో అధికార పార్టీ పేరు చెప్పుకొని కొందరు పెద్దలు శనివారం భారీ స్థాయిలో ట్రాక్టర్లు పెట్టి ఇసుక రవాణా ప్రారంభించారు.



అక్రమంగా ఇసుక తవ్వుతున్న అక్రమార్కులు

దీనికి సంబంధించిన ఎవరి అనుమ తులు లేనట్లుగా తెలిసింది. దీనిపై అధికార పార్టీ నాయ కులు, అధికారుల హస్తాం ఉన్నట్లుగా ఆరోపిస్తున్నారు.

దళితుల భూముల్లో ఇసుక దోపిడీ ఆపాలి : సిపిఎం

దళితులకు ఇచ్చిన స్థలాల్లో ఇసుక అక్రమ రవాణా ఆపాలని సిపిఎం నాయకులు జి ప్రతాప్ కుమార్ డిమాం డ్ చేశారు. స్థానిక రెవిన్యూ అధికారులకు శనివారం వినతి పత్రం ఇచ్చారు. కొన్నేళ్ళ క్రితం ఎస్టిలకు ఇచ్చిన భూముల్లో గత ప్రభుత్వ హయాంలో వేలాది ట్రాక్టర్ల ఇసుక అక్రమంగా అక్రమ తవ్వకాలు జరిగాయని, దీనికి స్థానికంగా ఉన్న అధికార యంత్రాంగం అండతో రెచ్చిపోయారని, ప్రభుత్వం మారిన తర్వాత మళ్లీ అదే పరిస్థితి కొనసాగుతుందని ఆరోపించారు. దీనిని వెంటనే అధికారులు అధికార పార్టీ నాయకులు ఆపకపోతే దళితులతో ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.



పాదయాత్రలో భట్టిప్రోలు టిడిపి నాయకులు

పాదయాత్రకు సంఘీభావం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

ఎన్నికల్లో టిడిపి, జనసేన కూటమి విజయం సాధించడంతోపాటు ఎంఎల్ఏగా ఆనందబాబు గెలుపొందడంతో కొల్లూరు మాజీ ఎంపీపీ, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి కనకాల మధుసూధన ప్రసాద్ తిరుపతి వరకు చేపట్టిన మహా పాదయాత్రకు భట్టిప్రోలు తెలుగుదేశం నాయకులు శనివారం మద్దతుగా పాదయాత్రలో పాల్గొన్నారు. 14రోజుల పాటు కొనసాగే పాదయాత్ర 6వ రోజు ముగిసినట్లు తెలిపారు. ప్రకాశం జిల్లా వల్లూరు నుండి పాదయాత్రకు భట్టిప్రోలు టిడిపి మాజీ అధ్యక్షులు వై కరుణ శ్రీనివాసరావు, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కనపర్తి సుందర్రావు, బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు బట్టు మల్లికార్జునరావు, నియోజకవర్గ ఎస్సీ సెల్ కార్యవర్గ సభ్యులు పోకూరి సురేంద్ర, చందోలు యుగంధర్, టి కృష్ణమోహన్, డి గోపాలరావు మద్దతు ప్రకటించారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎపిఎం శ్రీమన్నారాయణ

పొదుపు సంఘాల అభివృద్ధికి కృషి చేయాలి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండల సమైక్య పరిధిలోని ప్రతి యానిమేటరు చిన్న సంఘాలు, గ్రామ సంఘాల అభివృద్ధికి కృషి చేయాలని ఎపిఎం శ్రీమన్నారాయణ సూచించారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో శనివారం మండల సమైక్య కార్యనిర్వహక సమావేశం శనివారం నిర్వహించారు. మండల సమైక్య అధ్యక్షురాలు జాలాది ధనలక్ష్మి అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా శ్రీమన్నారాయణ మాట్లాడుతూ చిన్న సంఘాలు నిర్వహించే అన్ని ఆర్థిక లావాదేవీలు యానిమెట్ల మొబైల్ బుక్ కీపింగ్‌ను గ్రౌండింగ్ వచ్చే విధంగా చేయాలని అన్నారు. సంఘాల సమావేశాల్లోనే పుస్తక నిర్వహణ చేసి ప్రభుత్వ పథకాలన్నీ అర్హులైన పేదలకు, మహిళలకు అందే విధంగా చూడాలని అన్నారు. బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలు తిరిగి సకాలంలో చెల్లించడం ద్వారా మరింత రుణం పొంది స్వయం ఉపాధి మార్గాలను విస్తృతం చేసుకోవచ్చని చెప్పారు. సంఘాలను క్రమశిక్షణతో నడుపుకుంటే ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చని అన్నారు. స్త్రీ నిధి మేనేజరు పిల్లి అశోక్ మాట్లాడుతూ భట్టిప్రోలు మండలానికి ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.6కోట్ల స్త్రీ నిధి కింద జీవనోపాదుల రుణాల నిమిత్తం లక్ష్యాన్ని నిర్దేశించడం జరిగిందని అన్నారు. కావున జీవనోపాధి కొరకు అర్హులైన మహిళలకు స్త్రీనిధి రుణాలు ఇప్పించాలని కోరారు. మహిళల స్వయం ఉపాధి మార్గాలను పరిశీలించి ప్రోత్సహించాలని చెప్పారు. ఉపాధి హామీ పథకం టెక్నికల్ అసిస్టెంట్ సుధీర్ మాట్లాడుతూ 25సెంట్ల నుండి ఎకరంలోపు ఉన్న సొంత భూమి కలిగిన రైతులకు పండ్లు, పూల తోటలు పెంపకానికి దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు. ఎపి సిఎంఎఫ్ ఎన్ శ్రీవల్లి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ద్వారా సాగు చేసి ఆరోగ్యవంతమైన పంటలను పండించి ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలని సూచించారు. మహిళలు అందరికీ డెమో పద్ధతిలో విత్తన శుద్ధి, జీవామృతం తయారు చేసే విధానాన్ని చూపించారు. సహజ ఎరువులతో పెట్టుబడి తగ్గుతుందని చెప్పారు. ఆర్థిక నిర్వహణ గురించి సమన్వయకర్త సౌజన్య మహిళలు అందరూ బ్యాంకు ఖాతా కలిగి ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో సిఎ పాండురంగారావు, మండల సమైక్య పర్య వేక్షకురాలు శ్రీదేవి, జ్యోతి, సీసీలు డి హనోక్, గృహ నిర్మాణ శాఖ ఎఇ సౌమ్య, రేవతి, బత్తుల శిరీష పాల్గొన్నారు.

క్రమశిక్షణ, నాణ్యమైన విద్యకు శ్రీకారం

ఆదర్శవంతంగా నూజిల్లపల్లి ప్రాథమికోన్నత పాఠశాల

ప్రజాశక్తి - పంగులూరు

"ప్రపంచాన్ని మార్చాలంటే శక్తివంతమైన ఆయుధం చదువు ఒకటే" అలాంటి ఆయుధాన్ని విద్యార్థులకు క్రమ శిక్షణతో నాణ్యమైన విద్యను అందించేందుకు ఆ పాఠశాల ఉపాధ్యాయులంతా సమిష్టి కృషి చేస్తున్నారు. విద్యార్థుల జీవితాలను బంగారుమయం చేసేందుకు కష్టపడి పని చేస్తున్నారు. కష్టపడితే ఫలితం దానంతట అదే వస్తుందనే దృఢమైన విశ్వాసంతో ఒకరితో ఒకరు పోటీపడి మరి పని చేస్తున్నారు. నిన్న మొన్నటిదాకా జీవం లేకుండా పడి ఉన్న పాఠశాలకు జవసత్వాలు కల్పించి ముందుకు నడిపేందుకు, విద్యార్థులను విజ్ఞాన వంతులుగా చేసే పనిలో తాము ముందున్నామని ఎలుగెత్తి చాటేందుకు ఉపాధ్యాయులంతా ఐక్యంగా పనిచేస్తున్నారు. మండలంలోని నూజిళ్ళపల్లిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల కృషితో ఆదర్శ వంతంగా నిలుస్తుంది. ఈ పాఠశాల్లో గతంలో సరైన నిర్వహణ లేక, విద్యార్థుల సంఖ్య తగ్గింది. ఎనిమిదో తరగతి వరకు ఉండాల్సిన పాఠశాలను ఏడో తరగతి వరకు అధికారులు తగ్గించారు. అయితే రెండేళ్ల క్రితం వచ్చిన ఉపాధ్యాయ బృందం ఆ పాఠశాలను అభివృద్ధి చేయడానికి కంకణం కట్టుకున్నారు. విలువలతో కూడిన నాణ్యమైన విద్య అందించాలని, విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు పూనుకున్నారు. అందులో భాగంగా పాఠశాల్లో విద్యార్థులకు అందిస్తున్న ఉచిత వస్తువులను, పాఠశాల ప్రత్యేకతల గురించి కరపత్రం ముద్రించారు. పాఠశాలకు రాని విద్యార్థుల తల్లి, దండ్రులకు అందజేశారు. ప్రభుత్వ బడికి పిల్లల్ని పంపించేందుకు ఒప్పించేందుకు శ్రీకారం చుట్టారు. 1వ తరగతి నుండి 7వ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియంలో చదువు చెబుతామని, 5వ తరగతి విద్యార్థులకు నవోదయ కోచింగ్ ఇస్తామని, స్మార్ట్ టీవీ ద్వారా డిజిటల్ క్లాసులు నిర్వహిస్తామని, స్టడీ అవర్స్ నిర్వహిస్తామని, పాఠశాలలో మినరల్ వాటర్



నూజిళ్ళపల్లిలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల



విద్యార్థులకు యోగాలో శిక్షణ ఇస్తున్న దృశ్యం

సదుపాయం ఉందని విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు. ఆట, పాటలు నేర్పిస్తామని, ప్రోగ్రెస్ కార్డులతో పాటు ప్రతినెల విద్యార్థుల్లో నైపుణ్యాలు, వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించడానికి ప్రత్యేక ప్రశంస పత్రాలు ఇస్తామని తల్లిదండ్రులకు తెలిపారు. అందులో భాగంగా ప్రతిరోజు ఉదయం 6 గంటల నుండి 7:30 గంటల వరకు సాయంత్రం 4 గంటల నుండి 6 గంటల వరకు స్టడీ అవర్స్ నిర్వహిస్తున్నారు. ఈ స్టడీ అవర్స్‌లో ఉపాధ్యాయులు రోజు కొకరు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని నిర్వహిస్తున్నారు. పాఠశాల్లో ప్రభుత్వం విద్యార్థులకు కల్పించే ఉచిత పాఠ్యపుస్తకాలు, స్కూల్ బ్యాగ్స్, యూనిఫామ్, ఐడి కార్డు, ఉచిత షఉస్, సాక్స్, ఉచిత నోట్ పుస్తకాలు, ఆక్స్ఫర్డ్ డిక్షనరీలు, బాలికలకు శానిటరీ కిడ్స్, నాణ్యమైన మధ్యాహ్న భోజనం, పరిశుభ్రమైన టాయిలెట్స్ సౌకర్యం కల్పిస్తున్నారు. పాఠశాల ఆవరణను శుభ్రంగా ఉంచటంతో పాటు పాఠశాల్లో మొక్కలు నాటి వాటిని శ్రద్ధగా పెంచడంతో పాఠశాల్లో మంచి పరిశుభ్రమైన వాతావరణం ఏర్పడింది. పాఠశాల ఆవరణలో అడుగుపెట్టడంతోనే ఎక్కడో ఆశ్రమంలోకి వెళ్లిన అనుభూతి కలుగుతుంది. ఉపాధ్యాయుల సంఖ్య పెరగటం, వారిలో పట్టుదల, క్రమశిక్షణ ఉండటం వలన విద్యార్థులు క్రమశిక్షణగా చదువుకుంటున్నారు. చదువులో మంచి ఫలితాలు సాధిస్తున్నారు.

గ్రామస్తుల సహకారం

పాఠశాల అభివృద్ధికి ఉపాధ్యాయులతో పాటు గ్రామస్తుల సహకారం కూడా మెండుగా ఉంది. గ్రామానికి చెందిన పచ్చిపులుసు నాగేశ్వరరావు ఆయన తల్లి, తండ్రుల జ్ఞాపకార్థం ఐదు సిమెంట్ బల్లలు, జెండా దిమ్మె ఏర్పాటు చేశారు. ప్రతి ఏటా స్వాతంత్ర దినోత్సవం, గణతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అల్పాహారం ఏర్పాటు చేస్తున్నారు. నూజిలపల్లి గ్రామానికి పక్కనే ఉన్న పమిడిపాడు గ్రామ వాస్తవ్యుడు ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రం ఖమ్మంలో ఉన్న కేమా లక్ష్మీనారాయణ, సాయి



పిల్లల్ని బడికి రావాలని ప్రోత్సహిస్తున్న ఉపాధ్యాయులు

యోషిత గ్రానైట్స్ ఇండస్ట్రీస్ ద్వారా ఆయన తల్లి కెమా వెంకటరత్నం జ్ఞాపకార్థం మూడు సిమెంట్ బలలు అందజేశారు. పూనాటి రవీంద్ర అనే వ్యక్తి ప్రతి ఏటా పాఠశాల్లోని ఆరు, ఏడు తరగతులు చదువుతున్న విద్యార్థులకు ఇంగ్లీష్ గ్రామర్ బుక్స్ ఉచితంగా అందజేస్తున్నారు. వర్షం వస్తే పాఠశాల ఆవరణలో నీరు నిలబడి ఉంటున్నాయని గ్రామానికి చెందిన గంగా సుబ్బారావు ఆయన సోదరుడు వీరాంజనేయులు రూ.8వేలతో గ్రావెల్ మట్టి తోలించి చదును చేశారు. ఇంకా అనేక రకాలుగా గ్రామస్తులు పాఠశాల అవసరాలు గుర్తించి సహకరిస్తున్నారు.

ఉపాధ్యాయ సహచరుల సహకారంతోనే...



హెచ్ఎం వీరాంజనేయులు

పాఠశాల్లో విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించడంలో తన సహచర ఉపాధ్యాయుల సహకారం ఎంతో ఉందని, వారి ఐక్య కృషిని మరువలేనని హెచ్ఎం కేమా వీరాంజనేయులు చెప్పారు. రోజు కొక ఉపాధ్యాయుడు బాధ్యత తీసుకొని పాఠశాలకు ఉదయం 6గంటలకు వచ్చి స్టడీ అవర్స నిర్వహించడం, విద్యార్థులను క్రమశిక్షణలో ఉంచటం వంటి పనులు జరుగుతున్నాయని తెలిపారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించడంతోపాటు వారి సమస్యలను పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు ఇబ్బంది లేకుండా చేయడంలో ఉపాధ్యాయ బృందం ఎంతో సహకారాన్ని అందిస్తున్నారని చెప్పారు. గ్రామ పెద్దలు, అధికారుల సహకారంతో పాఠశాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలన్నదే తమ ధ్యేయమని తెలిపారు. విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చాలని కోరారు.



మంత్రి గొట్టిపాటికి వినతిపత్రం అందజేస్తున్న ఉద్యోగులు

జీతాలు ఇప్పించాలని మంత్రి వినతి

ప్రజాశక్తి - పంగులూరు

గత నాలుగు నెలల నుండి జీతాలు లేక ఇబ్బంది పడుతున్నామని, కుటుంబాలు గడవడం కూడా కష్టంగా ఉందని గ్రేడ్ 5 పంచాయతీ కార్యదర్శులు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు తెలిపారు. వెంటనే తమ జీవితాలు ఇప్పించాలని వినతి పత్రంలో కోరారు. పట్టణంలో మంత్రి రవికుమార్‌ను గ్రేడ్ 5ఉద్యోగులు కలిశారు. మార్చి నెలలో కలెక్టర్ ఒక పంచాయతీకి ఒక సెక్రటరీని ఇచ్చిన ఆర్డర్‌ను బేస్ చేసుకుని డిపిఒ ప్రొసీడింగ్స్ ఇచ్చారని, తరువాత ఎంపీడీఒ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎంపీడీఒ లాగిన్‌లో గ్రేడ్ 5 ఉద్యోగుల జీతాలను పెట్టారన్నారు. కానీ అద్దంకి ఎస్‌టిఒ లాగిన్‌లో క్యాడర్ స్ట్రెంత్ లేదని బిల్లులు ఆపారని వివరించారు. గత మార్చి నెల నుండి జీతాలు పూర్తిగా ఆగిపోయాయని అప్పటి నుండి ప్రకాశం జిల్లా డిపిఓను పలుమార్లు కలిసి మాట్లాడామని తెలిపారు. ఎటువంటి ప్రయోజనం లేకుండా పోయిందని ఉద్యోగులు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మాట్లాడుతూ రెండు రోజుల్లో పంచాయతీరాజ్ కమిషనర్‌ను కలిసి సమస్య వివరిస్తానని, పరిష్కారం చేయిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఉసురుపాటి వందనం, షేక్ ఆరిఫ్, వాణి, సీతారామయ్య, జి ప్రసాద్‌లతోపాటు నియోజవర్గంలోని గ్రేడ్ 5 పంచాయతీ కార్యదర్శులు అందరూ పాల్గొన్నారు.



విద్యా కిట్లు పంపిణీ చేస్తున్న సర్పంచి కనపర్తి వసుమతి

విద్యార్థులకు కిట్లు పంపిణీ

ప్రజాశక్తి - రేపల్లె

మండలంలోని పేటేరు గ్రామంలోని పరుచూరి బలరామయ్య మెమోరియల్ జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, బ్యాగు ఇతర విద్యా వస్తువులతో కూడిన కిట్లు శనివారం పంపిణీ చేశారు. హెచ్ఎం చెరుకూరి బాబూజీ అధ్యక్షతన విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, బెల్ట్‌లతో కూడిన కిట్‌లను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం బాబూజీ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించడం జరుగుతోందని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని అన్నారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచి ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కనపర్తి వసుమతి, పాఠశాల కమిటీ చైర్మన్ ఎం హేమసుందరరావు, గోలి రామశేషగిరిరావు, శాస్త్రి, గోలి వెంకటేశ్వరరావు, ఆరేపల్లి నాగరాజు, కనికిచర్ల కృష్ణ కిషోర్, నలుకుర్తి రాంబాబు, కనపర్తి రవికిరణ్, సాంబశివరావు పాల్గొన్నారు.

ఆలయంలో హుండీ చోరీ

ప్రజాశక్తి - చెరుకుపల్లి

మండల కేంద్రమైన చెరుకుపల్లి కస్తూరివారిపేట సమీపంలోని శ్రీ భక్తాంజనేయ ఆలయంలో హుండి చోరీకి గురైంది. శుక్రవారం అర్ధరాత్రి దాటిన తర్వాత చోరీకి గురైనట్లుగా గ్రామస్తులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సుమారుగా రూ.30వేల వరకు నగదు ఉండవచ్చని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.



ప్రొఫెసర్ సుకన్యను అభినందిస్తున్న వనమ రామకృష్ణరావు

అధ్యాపకురాలు సుకన్యకు అవార్డు

ప్రజాశక్తి - వేటపాలెం

స్థానిక సెయింట్ ఆన్స్ ఇంజినీరింగ్ కాలేజీ స్వయం ఎన్‌పిటిఇఎల్‌చే యాక్టివ్ లోకల్ చాప్టర్ స్పెషల్ కేటగిరి ప్రాసెక్ట్ అవార్డు సాధించినట్లు కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు శనివారం తెలిపారు. స్వయం ఎస్పిటిఇఎల్ మినిస్ట్రీ ఆఫ్ హుమస్ రిసోర్స్ అండ్ డెవలప్మెంట్, మద్రాసు ఐఐటి ఆన్ లైన్ సర్టిఫికెషన్ కోర్సులో తమ కళాశాల విద్యార్థులు రిజిస్టరై ఆధునిక టెక్నాలజికి సంబధించిన కోర్సులను అభ్యసించవచ్చని జనవరి నుండి ఏప్రియల్ మధ్య కాలంలో స్వయం ఎన్‌పిటిఇఎల్ నిర్వహించిన పరీక్షల్లో తమ కాలేజీ నుండి 563మంది ఉత్తీర్ణతతో సర్టిఫికెట్లు పొందినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె జగదీశ్ బాబు తెలిపారు. ఇద్దరికి గోల్డ్ మెడల్స్, 31 మందికి సిల్వర్ మెడల్స్, 179 మందికి ఎలైట్ సిల్వర్ మెడల్స్‌తో పాటు 124మంది సర్టిఫికెట్లు సాధించినట్లు తెలిపారు. యాక్టివ్ చాప్టర్గా గుర్తించి కళాశాల సింగిల్ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ డివిఎన్ సుకన్యకు సర్టిఫికెట్ ఆఫ్ అప్రిసియేషన్ అందజేశారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

బీచ్ ఓపెన్‌కు అధికారులు సహకరించాలి

ప్రజాశక్తి - చీరాల

వేటపాలెం మండలం రామాపురం సముద్ర తీర ప్రాంతంలో ఇటీవల పర్యటకులు వరుసగా మృత్యువాత పడ్డ నేపథ్యంలో ఎంఎల్ఎ ఎంఎం కొండయ్య సూచనల మేరకు బీచ్‌లో కట్టు దిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశామని, అధికారులు సహకరించి బీచ్ ఓపెన్‌కు సహకరించాలని బీచ్ రిసార్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్ వీరభద్రరావు అన్నారు. తీరంలోని పెరల్ రిసార్ట్స్‌లో అసోసియేషన్ కార్యదర్శి డాక్టర్ ఎ భవాని ప్రసాద్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇటీవలి కాలంలో చీరాల బీచ్ నందు జరిగిన వరుస ప్రమాదాల అనంతరం చేపట్టిన అత్యవసర చర్యల్లో భాగంగా పర్యాటకులకు బీచ్‌కి అనుమతి నిలిపివేసిన సంగతి అందరికి తెలిసిందేనని అన్నారు. అనేక ప్రచారాలు ప్రజల్లోకి వెళ్ళాయని, వాటి వల్ల రాబోయే రోజుల్లో పర్యాటకులకు చీరాల బీచ్‌పై భయం ఏర్పడే ప్రమాదం ఉందని అన్నారు. అభివృద్ధి చెందుతున్న చీరాల బీచ్‌కి పర్యాటకుల సంఖ్య కూడా రోజు రోజుకీ పెరుగు తుందని, రాష్ట్రంలోనే అత్యంత అనుకూలమైన బీచ్‌గా చీరాలకు మంచి పేరు ఉందని అన్నారు. ఈ ప్రాంతం సముద్ర స్నానాలకు అనుకూలంగా ఉంటుందనే అనేక ప్రాంతాల నుండి పర్యాటకులు ఇక్కడికి వస్తున్నారని అన్నారు. అయితే కొంత మంది అవగాహన లోపంతో, అతి ఉత్సాహంతో భద్రతా ప్రమాణాలు లెక్క చేయకుండా ప్రమాదానికి గురవుతు ప్రణాలపైకి తెచ్చుకుంటారని అన్నారు. పర్యాటకుల భద్రత తమ ప్రధాన కర్తవ్యం కావాలని ఎంఎల్ఎ ఎంఎం కొండయ్య, పోలీస్ అధికారుల సూచన మేరకు, సామాజిక బాధ్యతగా ఈ ప్రాంతంలో ఉన్న అన్ని



గజ ఈతగాళ్ళకు భద్రత సామాగ్రి అందిస్తున్న ప్రతినిధులు

రిసార్ట్స్ యజమానులు ముందుకు వచ్చారని అన్నారు. వాడరేవు నుండి పొట్టిసుబ్బాయపాలెం వరకు 10 కిటోమీటర్ల దూరం విస్తరించి ఉన్న బీచ్ రోడ్‌లో ఎంపిక చేసిన అయిదు స్థలాల్లోనే పర్యాటకులను అనుమతిస్తే గస్తీ, పర్యవేక్షణ సమర్ధవంతంగా ఉంటుందని ఐదు ప్రాంతాలను పోలీసు అధికారులు ఎంపిక చేసారని అన్నారు. బీచ్ రిసార్ట్స్ అసోసియేషన్ తరపున ఆయా ప్రాంతాల్లో ప్రమాద హెచ్చరికల బోర్డుల ఏర్పాటు, బీచ్ లోపల పర్యాటకులను గైడ్ చెయ్యటానికి యెర్ర జెండాలు ఏర్పాటు చేసామని అన్నారు. అంతే కాకుండా 5చోట్ల కావలసిన అవుట్ పోస్టుల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. ప్రభుత్వ సహాయం అందేవరకూ ఈ 5 బీచ్ పాయింట్లలో 10 మంది గజ ఈతగాళ్ళ జీతాలు అందిచటానికి ముందుకు వచ్చారని అన్నారు. భద్రత కోసం తీసుకున్న చర్యలను పరిశీలించి, వెంటనే బీచ్‌ని పర్యాటకులకు అందుబాటు లోకి తేవాలని కోరారు. గజతగాళ్లకు సంబంధించిన భద్రత సామాగ్రిని అందజేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ ట్రెజరరీ గోవిందరెడ్డి, వివిధ రిసార్ట్స్ నిర్వాహకులు పాల్గొన్నారు.

అందరికీ అభివృద్ధి ఫలాలు

అధికారులతో మంత్రి గొట్టిపాటి సమీక్ష

ప్రజాశక్తి-అద్దంకి

ఈ ప్రభుత్వంలో అందరికీ అభివద్ధి ఫలాలు అందించేందుకే కషి చేస్తామని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. శనివారం పురపాలక సంఘ కార్యాలయంలో సమస్యలపై సమీక్ష కార్యక్రమాన్ని తొలిసారిగా నియోజకవర్గం సమస్యలపై వినూత్న రీతిలో సమర్ధవంతంగా సమీక్ష నిర్వహించారు. మంత్రిగా బాధ్యతలు తీసుకున్నాక తొలిసారిగా అద్దంకి నియోజకవర్గ అధికారులతో పలు శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు ప్రజానీకం సమక్షంలో బహిరంగంగా ఆయన సమీక్ష చేశారు. పట్టణంలో ముందు వచ్చిన సమస్యలపై ప్రస్తావిస్తూనే వాటిని తక్షణం పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. తాగునీరు, డ్రైనేజీ, విద్యుత్తు, టిడ్కో ఇల్లు తదితర రంగాలపై ఏమి జరుగుతుందో చెప్పాలని అధికారులను కోరారు. పట్టణంలో తాగునీటి పైపులు కోసం తవ్విన గుంటలను వెంటనే మరమ్మతులు చేయాలని అధికారులను ఆదేశించారు.



మాట్లాడుతున్న మంత్రి గొట్టిపాటి

గతంలో మంజూరైన తాగునీటి పైపులైను ఏమేర వేశారు.. నిధులు.. ఖర్చులు.. ఈ సమీక్షలో ప్రస్తావించారు. అధికారులు మాట్లాడుతూ పట్టణంలో 33 కిలోమీటర్ల పైపులైన్ వేయడం జరిగిందని, నిధులు సక్రమంగా రాకపోవడంతో పనులు వేగవంతంగా చేపట్టలేకపోయామని తెలిపారు. మంత్రి మాట్లాడుతూ నిధుల విషయం తాను చూసుకుంటానని, వెంటనే అభివద్ధి పనులు, టిడ్కో ఇళ్ల పనులు, రోడ్ల మరమ్మతులు వేగవంతంగా చేయాలన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖ అధికారులతో పాటు పార్టీ ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

స్వతంత్రంగా వ్యవహరించలేకపోతున్న న్యాయవ్యవస్థ

- పూర్వపు అదనపు అడ్వకేట్ జనరల్ సత్యప్రసాద్

- ఐలు జిల్లా కొత్త కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

దేశంలో 1992 తరువాత న్యాయ వ్యవస్థ స్వతంత్రంగా వ్యవహరించలేక పోతుందని ఆంధ్రప్రదేశ్ పూర్వపు అదనపు అడ్వకేట్ జనరల్ ఏ.సత్యప్రసాద్ తెలిపారు. ఆలిండియా లాయర్స్ యూనియన్ (ఐలు) ప్రకాశం జిల్లా 5వ మహాసభ ఒంగోలు రెడ్‌క్రాస్ సొసైటీ మీటింగ్ హాల్లో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా 'భారత రాజ్యాంగం - స్వతంత్ర న్యాయవ్యవస్థ' అనే అంశంపై సదస్సు, నూతన క్రిమినల్ చట్టాలు అవగాహన కార్యక్రమం జరిగింది. సదస్సులో ముఖ్యవక్తగా ఆంధ్రప్రదేశ్ పూర్వపు అదనపు అడ్వకేట్ జనరల్ ఎ.సత్యప్రసాద్ మాట్లాడుతూ శాసన కార్యనిర్వహక వ్యవస్థలో కొన్ని సందర్భాల్లో న్యాయవ్యవస్థలోకి చొరబడి తీర్పులపై ప్రభావం చూపుతున్నాయన్నారు. పెట్టుబడిదారీ వ్యవస్థ బలపడి న్యాయవ్యవస్థ స్వతంత్రతను దెబ్బతీస్తుందన్నారు. న్యాయ వ్యవస్థ స్వతంత్రంగా ఉండాలంటే ఉన్నత న్యాయస్థానాల న్యాయమూర్తులను జాతీయ న్యాయ కమిషన్ ఏర్పాటు చేసి దాని ద్వారా



మాట్లాడుతున్న సత్యప్రసాద్

న్యాయమూర్తులను నియమించాలన్నారు. మరో వక్త ఆలిండియా లాయర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నల్లూరి మాధవరావు మాట్లాడుతూ న్యాయ వ్యవస్థ స్వతంత్రను కోల్పోవడంతో న్యాయమూర్తుల నియామకంలో సామాజిక న్యాయం లేకుండా పోతుందని తెలిపారు. న్యాయవ్యవస్థలో సామాజిక న్యాయం కోసం ఐలు కషి చేస్తుందన్నారు. కొత్త క్రిమినల్ చట్టాలు - అవగాహనపై ఐలు జాతీయ కార్య నిర్వాహక అధ్యక్షుడు సుంకర రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త క్రిమినల్ చట్టాలు ప్రజల ప్రాథమిక హక్కులను భంగపరిచే విధంగా ఉన్నాయన్నారు. పోలీసులకు మేజిస్ట్రేట్ అధికారాలు కట్టబెట్టారని, దీంతో పోలీసు పెత్తనం ప్రజలపై పెరిగి, బాధితులకు అన్యాయం జరిగే అవకాశం ఉందని అన్నారు. ఒంగోలు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ మోహన్‌దాస్ మాట్లాడుతూ కేంద్రం తెచ్చిన చట్టాలు న్యాయవాదులను, న్యాయస్థానాలను ఇబ్బందికి గురిచేస్తున్నాయన్నారు. ఈ చట్టాల అమలుతో విచారణ సమయం ఎక్కువ పడుతుందని తద్వారా బాధితులకు అన్యాయం జరుగుతుందన్నారు. రాజ్యాంగ వ్యతిరేకమైన, పేరు చెప్పలేని చట్టాలను కేంద్రం చేసిందన్నారు. ఈ చట్టాలను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఐలు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జేఎస్ఆర్ కష్ణశాస్త్రి, మహమ్మద్ రహీం బేగ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎడవల్లి రమేష్, జిల్లా కోశాధికారి ఢీకొల్లి ఏడుకొండలు, ఐలు నాయకులు ఉయ్యూరు వెంకటేశ్వర్లు, అట్లూరి రాఘవులు, ఎండి యాసిన్ పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

అనంతరం జరిగిన జిల్లా మహాసభలో 17 మందితో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా జెఎస్ఆర్ కష్ణ శాస్త్రి, ఎండి యాసిన్, ఉపాధ్యక్షుడిగా బి రూపేష్, సహాయ కార్యదర్శిగా షేక్ మతిన్ భాష, కోశాధికారిగా ఢీకొల్లి ఏడుకొండలు, గౌరవ అధ్యక్షులుగా ఎం రహీంబేగ్‌ను ఎన్నుకున్నారు.

భూ యజమానితో సంబంధం లేకుండా

కౌలు రైతులకు కార్డులివ్వాలి..

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు డి.రమాదేవి

ప్రజాశక్తి-బాపట్ల

జిల్లాలో అధిక శాతం భూమి లేని పేదలు కౌలు రైతులుగా ఉన్నారని, వారికి భూయజమానితో సంబంధం లేకుండా కౌలు రైతు కార్డు ఇచ్చి బ్యాంకుల ద్వారా రుణ సదుపాయం కల్పించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు డి.రమాదేవి డిమాండ్ చేశారు. శనివారం బాపట్ల ప్రజాసంఘాల కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. భూయాజమానితో సంతకం పెట్టించాలని నిబంధనలను గత ప్రభుత్వం పెట్టిందని, ఆ నిబంధనలను ప్రస్తుత టిడిపి ప్రభుత్వం తొలగించాలని కోరారు. కౌలు రైతులకు ప్రభుత్వం నుంచి వచ్చే రాయితీలను ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన ఇసుక పాలసీని ఖచ్చితంగా అమలు చేయాలన్నారు.



మాట్లాడుతున్న డి.రమాదేవి

గ్రామ పంచాయతీలకు రావలసిన గ్రాంట్లు విడుదల చేసి గ్రామ పంచాయతీల ఆర్థికాభివద్ధికి తోడ్పడాలన్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించి నివారణకు అధికారులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్.గంగయ్య, జిల్లా కమిటీ సభ్యులు టి.కృష్ణమోహన్, మజుందర్, మణిలాల్, బాబూరావు పాల్గొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలి: కమిషనర్

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

నగరంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.జస్వంతరావు అధికారులకు సూచించారు. ఇంజినీరింగ్ సెక్షన్, శానిటేషన్ అధికారులతో శనివారం ఆయన సమావేశం నిర్వహించారు. వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు అయిన డయేరియా, మలేరియా, డెంగ్యూ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పరిశుభ్రమైన తాగునీటిని ప్రజలకు అందించాలన్నారు. 120 మైక్రాన్‌లోపల సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను ప్రజలు వాడేలా చర్యలు తీసుకోవాలన్నారు. తాగునీటి నమూనాలను సేకరించి పరీక్షల కోసం ల్యాబ్‌కు పంపాలని సూచించారు. నీటి రిజర్వాయర్‌లను రెండు నెలలకోసారి శుభ్రం చేయించాలని చెప్పారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని చేపట్టాలని కోరారు.

ఇసుక అందుబాటులో ఉండేలా చర్యలు

- టన్ను రూ.247గా నిర్ణయం

- అధికారులకు కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రజల అవసరాలకు అనుగుణంగా ఇసుకను అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా తెలిపారు. శనివారం అమరావతి సచివాలయం నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్, గనులు, భూగర్భ వనరుల శాఖ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్ అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రకాశం భవనం నుంచి కలెక్టర్ తోపాటు జిల్లా ఎస్‌పి గరుడ్ సుమిత్ సునీల్, సంయుక్త ఆర్.గోపాలకృష్ణ, ఏఎస్‌పి కె. నాగేశ్వరరావు, గనులు, భూగర్భ వనరుల జిల్లా అధికారి జగన్నాథరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు. అనంతరం సిఎస్ ఆదేశాల మేరకు



మాట్లాడుతున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

జిల్లాలోని ఇసుక స్టాక్ పాయింట్లను కలెక్టర్, జెసి పరిశీలించారు. ఇందులో భాగంగా ఒంగోలులోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఉన్న ఇసుక నిల్వను, జరుగుమల్లిలోని రెండు ఇసుక స్టాక్ పాయింట్లను సందర్శించారు. సాయంత్రం ప్రకాశం భవనంలో కలెక్టర్ తమీమ్ అన్సారియా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఒంగోలు వ్యవసాయ మార్కెట్ యార్డులో టన్ను ఇసుక ధర రూ.247, జరుగుమల్లి మండలం చతుకుపాడు డంప్ - 1లో టన్ను ఇసుక ధరరూ. 247, చతుకుపాడు డంప్ -2లో రూ.247లుగా నిర్ణయించారు. సొంత వాహనాలలో తీసుకెళ్ళవచ్చని సూచించారు.

పెంపుడు జంతువులకు వ్యాక్సిన్ వేయించాలి

- ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల

- ఘనంగా ప్రపంచ జూనోసిస్ డే వేడుకలు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు నగర వాసులు వారి పెంపుడు జంతువులకు వ్యాక్సిన్ వేయించి జంతు సంబంధ వ్యాధుల నుంచి రక్షణ పొందాలని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు పిలుపునిచ్చారు. ఒంగోలు నగరంలోని 14వ డివిజన్ సంతపేటలోని వెటర్నరీ పాలి క్లినిక్‌లో శనివారం ప్రపంచ జూనోసిస్ డే సందర్భంగా ఏర్పాటు చేసిన పెంపుడు జంతువులకు రేబిస్ వ్యాధి నిరోధక వ్యాక్సినేషన్ వేసే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో నేరాలను ఛేదించేందుకు పోలీసులు ఉపయోగించే డాగ్స్



జూనోసిస్ డే వేడుకలలో ఎమ్మెల్యే దామచర్ల

ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి ప్రకాశం జిల్లా షేక్ రియాజ్, టిడిపి నాయకులు బండారు మదన్, జిల్లా పశు సంవర్ధక శాఖ డాక్టర్ బేబీరాణి, పశు సంవర్ధక శాఖ అధికారులు, వైద్యులు, ప్రజలు పాల్గొన్నారు.

నిత్యావసరాల ధరలను తగ్గించాలి

ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు శ్రీనివాసకుమారి డిమాండ్

ప్రజాశక్తి -ఒంగోలు సబర్బన్

నిత్యం పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలను, కూరగాయల ధరలను ప్రభుత్వం వెంటనే తగ్గించాలని ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.శ్రీనివాసకుమారి డిమాండ్ చేశారు. శని వారం స్థానిక ఎల్‌బిజి భవన్‌లో అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా కమిటీ సమావేశం జరిగింది. సమావేశానికి ఐద్వా నాయకులు జి.ఆదిలక్ష్మి అధ్యక్షత వహించారు. శ్రీనివాసకుమారి ముఖ్యఅతిథిగా మాట్లాడారు. గత నెల రోజులుగా కూరగాయల ధరలు, నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. బియ్యం ధరలు కూడా పెరిగాయని వివరించారు. పెరిగిన ధరల ధాటికి సామన్య, మధ్యతరగతి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. కూరగాయాల ధరలు కనీవినీ



మాట్లాడుతున్న ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు శ్రీనివాసకుమారి

రీతిలో పెరిగాయని తెలిపారు. కందిపప్పు కేజి రూ.200కు చేరిందన్నారు. నూనెల ధరలు పెరుగుతున్నాయని వివరించారు. నూతనంగా అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ధరల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. పెరుగుతున్న ధరలను అదుపుచేయడంతో పాటు 18 రకాల నిత్యావసర వస్తువులను రేషన్ షాపుల ద్వారా పేదలందరికీ ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హామీలన్నీ సక్రమంగా అమలు చేయాలని, సూపర్ సిక్స్ పథకాలన్నీ అమలు చేసేందుకు సిద్ధం కావాలని కోరారు.

ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి మాట్లాడుతూ రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం మహిళల రక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. గత నెలరోజులుగా మహిళల మీద, విద్యార్థుల మీద రాష్ట్రవ్యాప్తంగా అనేక అఘాయిత్యాలు జరిగాయని వివరించారు. ఇటీవల బాపట్ల జిల్లాలో వరుసగా జరిగిన రెండు ఘటనలు అత్యంత అమానుషంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో ఐద్వా జిల్లా నాయకులు కె లక్ష్మీ ప్రసన్న, కె రాజేశ్వరి, బి రాజ్యలక్ష్మి, బి గోవిందమ్మ పాల్గొన్నారు.